



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

బుధవారం 5 నవంబర్ 2025 పేజీలు 12

# మృత్యుమార్గం...!

- 163 హైవేపై కాపు కాస్తున్న మృత్యువు
- గమ్యం చేరుకోవడం గగనమే, నిత్యం జరుగుతున్న ప్రమాదాలు
- రాకాసి రహదారిపై నాలుగేళ్లలో 477 రోడ్డు ప్రమాదాలు..
- 158 మరణాలు, 477 మందికి గాయాలు
- రక్తమోడుతున్న బీజాపూర్ రహదారి
- గాల్లో కలుస్తున్న ప్రాణాలు
- వీధిన పడుతున్న కుటుంబాలు
- అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు 46 కిలోమీటర్లు..
- 290 గుంతలు, అందులో పెద్దవి 25, చిన్నవి 265 గుంతలు
- రహదారిపై 66 మలుపులు, 19 డేంజర్ స్పాట్‌లు
- మృత్యు మలుపులు యమపురికి పిలుపులు, ఇరుకు రోడ్డుతో ఇక్కట్లు



మీర్జాగూడ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం

**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 04) :**

4లో

బీజాపూర్ హైవే (163) డేంజర్ యమ డేంజర్‌గా మారింది. అనునిత్యం మృత్యువు కాపుకాస్తుంది. ఎంత జాగ్రత్తగా వెళ్లినా ఏదో రూపంలో వెళ్లినా దురదృష్ట వంతుల్నీ మృత్యువు కాటేస్తుంది. బీజాపూర్ హైవేపై రక్తమోడుతుంది. ఈ రోడెక్కిన ప్రయాణికులు ఇంటికి చేరే వరకు ప్రాణాలకు భరోసా లేకుండా పోతుంది. ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణం సాగించాల్సించాల్సి వస్తోంది. అనేక మంది ప్రాణాలు గాల్లో కలిసిపోతోన్నాయి.

**ఎన్‌హెచ్ 163పై జరిగిన రోడ్డు ప్రమాదాల వివరాలు..**

| 2025 | 2024 | 2023 | 2022 | మొత్తం | |
|---|---|---|---|---|---|
| 124 | 94 | 101 | 172 | 491 | మొత్తం రోడ్డు ప్రమాదాలు |
| 21 | 35 | 55 | 47 | 158 | మృతులు |
| 125 | 80 | 102 | 170 | 477 | గాయపడ్డవారు |

**ఐదేళ్లలో జరిగిన ఆర్టీసీ ప్రమాదాల వివరాలు..**

| సంవత్సరం | ప్రమాదాలు | మృతులు | గాయాలు |
|---|---|---|---|
| 2021 | 69 | 19 | 58 |
| 2022 | 72 | 23 | 50 |
| 2023 | 72 | 25 | 48 |
| 2024 | 80 | 25 | 54 |
| 2025 | 86 | 21 | 74 |
| మొత్తం | 379 | 113 | 284 |

## హైవే విస్తరణలో పాలకుల నిర్లక్ష్యమే : ఆర్‌వి రెడ్డి



హైవే విస్తరణంలో పాలకుల నిర్లక్షం అల ముకుంది. మీర్జాగూడ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 19 మంది చావులకు మాజీ హోంమంత్రి సబితారెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్యతో పాటు ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డిలే కారణం. హైవే రోడ్డు విస్తరణ జరిగి ఉంటే.. ఈ ప్రమాదం జరిగేది కాదు.. ఇంత మంది ప్రాణాలు పోయేవి కాదు. స్వలాభం కోసం రోడ్డు విస్తరణ చేయకుండా కాలయాపన చేశారు. ఇక నైనా చేవెళ్ల ప్రజలు కళ్లు తెరవండి.. లేదంటే.. మరో ఎన్నో ప్రాణాలు పోగొట్టుకోవాల్సి వస్తుంది.

### త్వరగా రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలి : పొట్ట ప్రశాంత్, చేవెళ్ల గ్రామం



అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు హైవే రోడ్డు విస్తరణ పనులు త్వరగా చేపట్టాలి. రోడ్డు ఇరుకుగా, గుంతలుగా ఉండటంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. మీర్జాగడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం వద్ద రోడ్డుపై గుంత ఏర్పడింది. ప్రమాదానికి గుంత కూడ ఓ కారణమే. ప్రజా ప్రతినిధిలు ఇప్పటికే హైవే విస్తరణ కోసం పర్యావరేణ వేత్తలతో చర్చలు జరిపి అడ్డంకులు తొలగించారు. కానీ.. త్వరగా పనులు ప్రారంభించి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


మొయినాబాద్ మండలం కండ్లపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో నుజ్జు నుజ్జయిన కారు (ఫైల్)



చేవెళ్ల మండల కేంద్రంలోని హైవే రోడ్డుపై ఏర్పడిన గుంతలు

# విద్యార్థులకు వ్యాస రచన పోటీలు



కొందుర్గు, మేజర్‌న్యూస్(నవంబర్ 4): మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో టీ శాట్, టిఎస్ జిహెచ్ఎంఏల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఉపన్యాస పోటీలలో ప్రథమ స్థానంలో కొందుర్గు ఉన్నత పాఠశాలకు చెందిన మణితేజ, ద్వితీయ స్థానంలో మండల పరిధిలోని ముట్పూర్ ఉన్నత పాఠశాలకు చెందిన బుష్రాబేగంలు వచ్చారు. అలాగే వ్యాస రచన పోటీలలో మండల పరిధిలోని ముట్పూర్ ఉన్నత పాఠశాలకు చెందిన నిహారిక, ద్వితీయ స్థానంలో కొందుర్గు ఉన్నత పాఠశాలకు చెందిన సూరజ్‌లు వచ్చారు. విసీ పోటీలలో ప్రథమ స్థానంలో కొందుర్గు ఉన్నత పాఠశాలకు చెందిన మణితేజ, ద్వితీయ స్థానంలో కొందుర్గు ఉన్నత పాఠశాలకు చెందిన గౌతమి లు వచ్చారని ఉపాధ్యాయులు తెలిపారు. ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో నాజర్ అలీ, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యాదవుల సంస్కృతి,సంప్రదాయాల ప్రతీక సదర్

- మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్,జైపాల్ యాదవ్
- ఆకట్టుకున్న దున్నపోతుల విన్యాసాలు, కళాకారులు నృత్యాలు







కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 04):యాదవుల సంస్కృతి,సంప్రదాయాల ప్రతీక సదర్ అని మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్,జైపాల్ యాదవ్‌లు అన్నారు. అఖిల భారత యాదవ సమాఖ్య ఆధ్వర్యంలో కందుకూరు మండల కేంద్రంలో సోమవారం రాత్రి మండల యాదవ సంఘం అధ్యక్షులు పస్పుల పర్వతాలు యాదవ్ అధ్యక్షతన వైభంగా నిర్వహించారు. ఉత్సవంలో భాగంగా దున్నపోతులకు రంగురంగుల పూలతో అలంకరణ, విన్యాసాలు, కళాకారులు నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంజయ్య యాదవ్, గుర్క జైపాల్ యాదవ్, కదారి జంగయ్య యాదవ్, మేకల కృష్ణయాదవ్,అనిల్ కుమార్ యాదవ్, జెల్లల లక్ష్మయ్య యాదవ్,పోతర్ల సుదర్శన్ యాదవ్, నరేష్ యాదవ్,తిరుమలేష్ యాదవ్,కృష్ణ యాదవ్,టి.శ్రీశైలం యాదవ్,కె.గోవర్ధన్ యాదవ్, తోట గిరి యాదవ్‌లు పాల్గొని మాట్లాడుతూ... వ్యవసాయ అనుబంధ రంగాల వెల్లువను చాటే ఉత్సవం సదర్ అని, పాడి పరిశ్రమల అభివృద్ధిలో దున్నపోతుల పోషణ కీలకమైనదని అన్నారు. పాడి పశువులతో పాటు, విద్యా, రాజకీయ, ఆర్థిక రంగాలలో యాదవులు రాణించాలని, సంఘటితంగా ఉంటే మన హక్కులను మనమే సాధించుకోవచ్చని సూచించారు.కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు బాల్‌రాజ్ యాదవ్, నర్ల రామకృష్ణ, ఎలిగపల్లి లింగం యాదవ్, భిక్షపతి యాదవ్, మర్ల అంజనేయులు, పాల జనార్ధన్ యాదవ్, నర్సింహ యాదవ్,ఎన్.హన్మంత్ యాదవ్,సాటు మైసయ్య,వెంకటేష్ యాదవ్,నర్ల రాములు యాదవ్, వెంకటగిరి యాదవ్,నర్ల శ్రీనివాస్ యాదవ్,బట్టు అంజనేయులు యాదవ్,మండలంలోని వివిధ గ్రామా లను యాదవ్ సోదరిసోదరమణులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అడుగులన్ని ఆరుట్ల వైపే.. భక్తులంతా బుగ్గ జాతరవైపే

- మరో దక్షిణ కాశీగా పేరొందిన బుగ్గక్షేత్రం
- నేటి నుండి 15 రోజుల పాటు జాతర ఉత్సవాలు
- తూర్పు నుంచి పడమరకు నీటి ప్రవావాం ఇక్కడి ప్రత్యేకత

**బుగ్గ జాతర ఓ మహా ఉత్సవం. కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పు.. కొంగు బంగారం నిరంతరం పారే సెలయేటి చెంతన లింగేశ్వరుడు స్వయంభువుగా వెలిశాడు. కొండ కోనలు.. ఆకట్టుకునే అటవీ అందాల మధ్యన కొలువైన బుగ్గక్షేత్రంలో శివుడికి ప్రీతిపాత్రమైన కార్తీక మాసంలో పౌర్ణమి నుంచి పదిహేను రోజులు జాతర జరుగుతుంది. పక్కనే రాచకొండ.. అటు పక్కన చుక్కపురి పట్నం(రంగాపూర్ నక్షత్రశాల) ఉండి ఒక వైపు ఆధ్యాత్మిక కేంద్రంగా.. మరో వైపు పిక్‌నిక్ వేదికగా ప్రజలను ఆకర్షిస్తూ రారమ్మని పిలుస్తుంది వందల ఏండ్ల చరిత్ర ఉన్న బుగ్గరామలింగేశ్వర ఆలయం.. పవిత్రమైన ఈ క్షేత్రంలో ఉత్సవాలు నేటి నుండి ప్రారంభమై 20వ తేది వరకు (15 రోజులు) పాటు ఉత్సవాలు జరుగుతాయి.**





మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 05) : దక్షిణ భారతదేశంలోనే మరో కాశీగా పేరొందిన బుగ్గరా మలిం గేశ్వర ఆలయం మహిమాన్విత క్షేత్రంగా విరాజిల్లుతుంది. కాశికి వెళ్లని వారు ఇక్కడ కార్తీక స్నానా లను ఆచరిస్తే పుణ్యం కలుగు తుందని భక్తుల నమ్మకం. మండలంలోని ఆరుట్ల గ్రామం నుండి ఐదు కిలోమీటర్ల దూరం బుగ్గ తండా అనే గ్రామంలో ఈ ఆలయం ఉంది. ఈ ఆలయం కార్తీక పవిత్ర స్నానాలకు పుణ్యక్షేత్రంగా నిలుస్తున్నది. నేటి నుండి 15 రోజుల పాటు జరగనున్న ఉత్సవాలకు రాష్ట్రం నలుమాలల నుండి లక్షలాది మంది భక్తులు ఇక్కడికి తరలివచ్చి పుణ్య స్నానాలను ఆచరించి స్వామి వారిని దర్శించుకుంటారు. కోరిన కోర్కేలు తీర్చే కొంగు బంగారంగా రామలింగేశ్వర స్వామి నిలుస్తున్నారు. రాష్ట్రంలో 15 రోజుల పాటు నిర్విరామంగా జరిగే అతిపెద్ద జాతర ఇదే కావడం గమనార్హం. 15 రోజుల పాటు జరిగే ఉత్సవాల కోసం ఆలయాన్ని అందమైన రంగులతో అలంకరించారు. వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఎంతో మహిమాన్వితమైన ఈ ఆలయానికి పురాతన చరిత్ర ఉంది. పూర్వం రాముడు ఇక్కడ శివ లింగాన్ని నెలకొల్పి పూజించినట్లుగా పెద్దలు తరతరాలుగా చెప్పుకుంటున్నారు. తర్వాత ఇక్కడి నీటి గుండంలో చిన్న నీటి బుడగ పుట్టిందని, ఏ కాలంలో అయినా ఎంత కరువు వచ్చినా ఇక్కడ స్వచ్ఛమైన నీరు ఉబికి వస్తుంది. 14 వ శతాబ్దంలో రాచకొండ రాజులు రేచర్ల పద్మనాయక వంశస్తులు పరిపాలనలో ఈ బుగ్గ రామలింగేశ్వర స్వామి పూజలందుకున్నట్టు ప్రతీతి.

నాటి నుండి నేటి వరకు ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి రోజు రాత్రి నుంచి ఇక్కడ కార్తీక స్నానమాచరిస్తారు. ఎముకలు కొరికే చలిని కూడా లెక్క చేయకుండా భక్తులు ఇక్కడి నీటి గుండంలో స్నానాలు చేస్తారు.

★ కబీర్‌దాస్ మందిరం, నాగన్నపుట్ట

భక్తులు పుణ్య స్నానాల అనంతరం ఆలయం పక్కనే ఉన్న కబీర్‌దాస్ మందిరం, నాగన్న పుట్టను దర్శించుకోవడం ఆనవాయితీ. ఈ మందిరంలో నాగన్నపుట్ట శివపార్వతులు , కబీర్‌దాస్ ద్యానమందిరం ఉన్నది. కాశీలో ఉపదేశం పొందిన సాదువు నర్సింహ బాబా 1975లోఇక్కడ కబీర్‌దాస్ మందిరాన్ని నిర్మించారు. ప్రతి కార్తీక మాసంలో మహిళలు నాగన్నపుట్టకు ప్రత్యేక పూజలు చేస్తారు. పుట్టలో నాగేంద్రుడు దర్శనమిస్తారని భక్తుల నమ్మకం.

★ తూర్పు నుండి పడమరకు నీటి ప్రవావాం

ఇక్కడ నీరు తూర్పు నుండి పడమరకు ప్రవహించి తిరిగి మళ్లీ తూర్పునకు ప్రవహించడం ఆలయ ప్రత్యేకత. తూర్పు నుండి పడమరకు ప్రవహించే నీటిలో భక్తులు పుణ్యస్నానాలను ఆచరించి అనంతరం కార్తీక పౌర్ణమి వ్రతాలను నిర్వహిస్తారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్న తర్వాత కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి వంటావార్పు చేసుకొని వన భోజనాలు చేస్తారు. ఆలయం చుట్టూ ఎటు చూసినా ఎత్తయినా కొండలు, గుట్టలు, పచ్చని పంట పొలాలు, ప్రశాంత వాతావరణంతో భక్తులకు ఆహ్లాదాన్ని కలిగిస్తుంది.

★ బుగ్గజాతరకు ఇలా వెళ్లాలి...

ఆరుట్ల బుగ్గ జాతరకు వెళ్లాలంటే నగరంలోని ఎంజీబీఎస్ నుండి 277, జేబీఎస్ నుండి 279 నంబరు గల బస్సులో ఇబ్రహీంపట్నం చేరుకోవాలి. ఇబ్రహీంపట్నం డిపో నుండి ప్రత్యేకంగా బుగ్గ రామలింగేశ్వర స్వామి (బుగ్గజాతర స్పెషల్ ) జాతర పేరుతో ఆర్టీసీ బస్సులను నడుపుతారు.



భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

నేటి నుంచి ప్రారంభం కానున్న బుగ్గ రామలింగేశ్వర జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించా. జాతర పూర్తయ్యే వరకు భక్తులకు తాగునీరు, ఇతర వసతులను సక్రమంగా కల్పించాలని అధికారులను ఆదేశించడం జరిగింది.

-- మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్యే , ఇబ్రహీంపట్నం



ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

15 రోజుల పాటు జరిగే జాతర ఉత్సవాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశాం. ఈ 15 రోజుల పాటు ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశాం. పోలీసులు, వైద్యం, విద్యుత్, నీటి సరఫరా తదితర శాఖల సహకారంతో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటాం. – బాల శంకర్, ఎంపీడీవో, మంచాల



సీసీ కెమెరాలతో ప్రత్యేక నిఘా

ఆలయ ఉత్సవాలలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి రోజు 100 నుండి 150 మంది పోలీసులు బందోబస్తులో ఉంటారు. అలాగే సీసీ కెమెరాలతో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేస్తున్నాం. జాతరలో మహిళల పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే వారిని పట్టుకునేందుకు జాతరలో షీటీమ్స్ ను ఏర్పాటు చేశాం. ట్రాఫిక్ కట్టడికి ట్రాఫిక్ పోలీసులు ఉంటారు. 15 రోజులు పాటు జరిగే బుగ్గ జాతర ఉత్సవాల విజయవంతానికి అందరూ సహకరించాలన్నారు. – ఎ మధు, సీఐ, మంచాల

# పదవి విరమణ పొందిన వాచ్ మెన్ బోయిని బందెమ్మకు ఘనంగా సన్మానం



దోమ, మేజర్ న్యూస్ (నవంబర్ 04):జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దోమలో గత పదిహేను నెలలుగా నాలుగవ తరగతి సిబ్బంది నైట్ వాచ్మెన్గా పనిచేసి అక్టోబర్ నెలలో పదవి విరమణ చెందిన బోయిని బందెమ్మకు పాఠశాల సిబ్బంది మంగళవారం నాడు ఘనంగా సన్మానించారు. తన ఉద్యోగ జీవితంలో 31 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఎక్కువ కాలం బండె బండేల్కిచర్ల ఉన్నత పాఠశాలలో సుమారు 30 సంవత్సరాలు పనిచేసి దోమ పాఠశాలలో పదవి విరమణ చెందడం సంతోషంగా ఉందని తెలియజేశారు. అంకితభావంతో పనిచేస్తే ఎవరికైనా ఎక్కడైనా గుర్తింపు ఉంటుందని దోమ మండల విద్యాధికారి వెంకట్ అన్నారు. ఉద్యోగికి పదవి విరమణ సహజమని పరిగి మండల విద్యాధికారి గోపాల్ అన్నారు. బోయిని బందెమ్మ తమ పాఠశాలలో పని చేసి చక్కని సమయపాలన పాటిస్తూ పాఠశాల అబివృద్ధికి కృషి చేశారని కుల్కచర్ల విద్యాధికారి హబీబ్అహ్మద్ తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ.... ఎవరికి కేటాయించిన పని వారు సక్రమంగా అంకితభావంతో చేస్తే సమాజానికి మనం ఎంతో మేలు చేసిన వారం అవుతామని పనిని దైవంగా భావించేదని బందెమ్మ తన విధి నిర్వహణను చక్కగా నిర్వహించారని భగవంతుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో శేష జీవితం గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, నాలుగో తరగతి సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయ బృందం అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వికారాబాద్‌లో రోడ్డు ప్రమాదం...

## ప్రమాదంలో మహిళ మృతి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 04):** బ్రతుకు దెరువు కోసం జాతరలో దుకాణం పెట్టుకునేందుకు వెళుతున్న భార్య భర్తలను ఓ కారు వేగంగా వచ్చి ఢీ కొట్టగా మహిళా మృతి చెందగా, ఆమె భర్త తీవ్ర గాయలతో చికిత్స పొందుతుండగా మరో ముగ్గురుయువకులకు తీవ్ర గాయాలైన సంఘటన వికారాబాద్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. వికారాబాద్ పట్టణానికి చెందిన తులసీరాం, భారతి భార్యభర్తలు. అనంతగిరి కార్తీక మాస పెద్దజాతరలో భాగంగా అనంతగిరిలో వ్యాపారం నిమిత్తంషాపు పెట్టుకోగా, కర్నూల్ రాష్ట్రం ఎమిగనూరు చెందిన చిన్న,లక్ష్మణ్, శ్రీనులు అనంతగిరిలో వ్యాపారం చేసేందుకు వచ్చారు. మంగళవారం సాయంత్రం వికారాబాద్ పట్టణంలోని ఎస్ఏపీకళాశాల సమీపంలోని చాయ్ బాక్స్ వద్ద కర్నూల్‌కు చెందినయువకులు అనంతగిరి నుంచి వికారాబాద్ వస్తుండగా భారతి,తులసీరామ్ అనంతగిరికి వెళుతున్నారు. అదే సమయంలోవేగంగా వచ్చిన కారు నిర్లక్ష్యంగా వచ్చి ఢీ కొట్టడంతో ఘోరరోడ్డు ప్రమాదం జరిగింది. గాయ పడ్డ వారు చెల్ల చెదురుగా పడిఉండగా అక్కడే ఉన్న స్థానికులు కొందరూ వారిని వికారాబాద్ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోలీసులకు సమాచారంఅందించారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతూ భారతి మృతిచెందగా ఆమె భర్త తులసీరామ్‌కు తీవ్ర గాయాలయ్యాయి.వీరితో పాటు కర్నూల్‌కు చెందిన ముగ్గురు యువకులకుగాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకుపోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



# అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు...

## ఎస్ఐ రమేష్ కుమార్



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 04)** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక నిల్వ చేసిన, తరలించిన ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బొంరెడ్డి పల్లి గ్రామ శివారులోని వ్యవసాయ పొలాల్లో అక్రమంగా ఫిల్టర్ ఇసుక డంపులు నిల్వ చేసి ట్రాక్టర్లలో తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసు సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుకను సీజ్ చేశారు. అదే విధంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇసుక అక్రమ రవాణా చేసిన,నిల్వ చేసిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు విజ్ఞప్తి చేయడం జరిగిందని తెలిపారు.



# అక్రమ మట్టి తవ్వకాలకు కీసర సీఐ ఆంజనేయుల కఠిన హెచ్చరిక..

- ఉమ్మడి దాడిలో హిటాచీ, మూడు టిప్పర్లు స్వాధీనం - కేసు నమోదు

**కీసర,మేజర్ న్యూస్ నవంబర్ 4):** ప్రభుత్వ భూములలో అక్రమ మట్టి తవ్వకాలను అరికట్టేందుకు కీసర పోలీసులు సీరియస్‌గా వ్యవహరిస్తున్నారు. మంగళవారం ఉదయం కీసర సీఐ ఆర్కపల్లి ఆంజనేయుల ఆధ్వర్యంలో పోలీసులు, రెవెన్యూ మరియు మైనింగ్ శాఖ అధికారులు ఉమ్మడి ఆపరేషన్ నిర్వహించి, ప్రభుత్వ, సీలింగ్ భూముల్లో అక్రమంగా మట్టి తవ్వుతున్న హిటాచీ యంత్రం, మూడు టిప్పర్ లారీలు స్వాధీనం చేసుకున్నారు. సమాచారం అందుకున్న వెంటనే అధికారులు సంఘటనా స్థలానికి చేరుకోవడంతో, అక్కడ పనిచేస్తున్న వ్యక్తులు అధికారులను గమనించి పారిపోవడం జరిగింది. అనంతరం హిటాచీ యంత్రం, మూడు టిప్పర్ లారీలను స్వాధీనం చేశారు. విచారణలో ఈ అక్రమ తవ్వకానికి సంబంధించి కొండెల్ల రాజు (కీసర), వరుణ్ (ఆంకిరెడ్డిపల్లి), రామరాజు (కీసర), నరసింహ (భోగారం)గా గుర్తించారు. ఈ ఘటనపై కీసర పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా,సీఐ ఆంజనేయులు మాట్లాడుతూ, "ప్రభుత్వ భూములు లేదా పట్టాదారుల భూముల్లో అనుమతి లేకుండా మట్టి తవ్వడం లేదా తరలించడం చట్టవిరుద్ధం. ఇటువంటి అక్రమాలు ఎక్కడైనా జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి" అని తెలిపారు. అలాగే, "ప్రభుత్వ భూములను రక్షించడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యం. చట్టవిరుద్ధంగా మట్టిని తవ్విన లేదా తరలించిన వారిపై కఠిన చర్యలు తప్పవు" అని సీఐ ఆంజనేయులు హెచ్చరించారు.

# కాంగ్రెస్ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు...

- నిజమైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు అందించడంలో ప్రభుత్వం విఫలం
- బీజేపీ బూత్ అధ్యక్షుడు ధర్మ



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 04)** ఇందిరమ్మ ఇండ్లను ధనికులకు, కాంగ్రెస్ కార్యకర్తలకే కేటాయిస్తు న్నారని బిందెం గడ్డ తండా బిజెపి బూత్ అధ్యక్షుడు ధర్మ ఆరోపించారు. మంగళవారం మండల పరిధిలోని బిందెం గడ్డ తండాలో ఇందిరమ్మ ఇండ్లను స్థానిక నాయకులతో కలిసి సందర్శించి మాట్లాడారు.. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు.గుడిసెల్లో ఉంటున్న పేదవారికి ఇల్లు కేటాయించక పోవడం అన్యాయమన్నారు. మండలంలో అర్హులకు ఇండ్లు ఇవ్వకుండా కాంగ్రెస్ కార్యకర్తలకు కేటాయించడంపై మండిపడుతూ ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నేనవత్ శ్రీను, నేనవత్ సొమ్లు, రమేష్ తదితరులు ఉన్నారు.

# చేవెళ్ల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాత్లావత్ చందర్ నాయక్



**దోమ, మేజర్ న్యూస్ (నవంబర్ 04):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ దగ్గర ఆర్టీసీ బస్సు టిప్పర్ ఢీకొన్న ఘోర ప్రమాదంలో 20 మంది దుర్మరణం పాలైన ఘటనపై దోమ మండల పరిధిలో ని గోట్ల చెల్క తాండ( మోత్కుల కుంట తాండ) ఇందిరమ్మ గ్రామ కమిటీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాత్లావత్ చందర్ నాయక్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చనిపోయినవారి కుటుంబాలకు సంతాపాన్ని ప్రకటించారు.మరణించిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడంతో పాటు గాయపడిన ప్రయాణికులకు మెరుగైన వైద్య సదుపాయం అందిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని పాత్లావత్ చందర్ నాయక్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# రెండు బైకులు ఢీ: వ్యక్తులకు గాయాలు..






కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 04) ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొని ఇద్దరు వ్యక్తులకు గాయాలైన ఘటన కుల్కచర్ల మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..జాకారం గ్రామానికి చెందిన మల్లికార్జున్ పరిగి నుండి తన సొంత గ్రామం జాకారం వెళ్తున్నాడు. గొడుగోని పల్లి గ్రామానికి చెందిన రాజు కుల్కచర్ల నుండి గొడుగోని పల్లి వెళ్తున్న క్రమంలో కుల్కచర్ల భారత్ పెట్రోలియం దగ్గర బైకులు ఢీకొని ఇద్దరికీ గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# మృత్యుమార్గం...!





చేవెళ్ల మండల కేంద్రంలోని హైవే రోడ్డుపై ఏర్పడిన గుంతలు

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 04) : బీజాపూర్ హైవే (163) డేంజర్ యమ డేంజర్‌గా మారింది. అనునిత్యం మృత్యువు కాపుకాస్తుంది. ఎంత జాగ్రత్తగా వెళ్లినా ఏదో రూపంలో వెళ్లినా దురదృష్ట వంతుల్నీ మృత్యువు కాటేస్తుంది. బీజాపూర్ హైవేపై రక్తమోడుతుంది. ఈ రోడెక్కిన ప్రయాణికులు ఇంటికి చేరే వరకు ప్రాణాలకు భరోసా లేకుండా పోతుంది. ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణం సాగించాల్సించాల్సి వస్తోంది. అనేక మంది ప్రాణాలు గాల్లో కలిసిపోతోన్నాయి. ముఖ్యంగా ద్విచక్రవాహన దారులు ప్రమాదాల బారిన పడుతోన్నారు. రోడ్డు ఇరుకుగా ఉండటంతో ప్రతి నిత్యం ఎక్కడో ఓ చోట నెత్తురోడ్డుతున్నాయి. గడిచిన నాలుగేళ్లలో 491 రోడ్డు ప్రమాదాలు జరిగాయి. అందులో 158 మంది మృతి చెందగా 477 మంది గాయపడినట్లు పోలీసు రికార్డులు చెబుతున్నాయి. ఇవే కాక కేసులు నమోదు కానివి ఇంకా ఉన్నాయి. ఇరుక్కు రోడ్డుతో పాటు మూల మలుపులు, రోడ్డుపై ఏర్పడిన గుంతలు ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. రాత్రి వేళల్లో పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. అప్పా జంక్షన్ నుంచి మన్నేగూడరకు 46 కిలో మీటర్ల దూరంలో 290 గుంతలు ఏర్పడ్డాయి. అందులో 25 పెద్ద సైజులో గోతులు ఏర్పడగా 265 చిన్న చిన్న గుంతలు ఏర్పడ్డాయి. దీనికి తోడుగా ఈ రోడ్డుపై 66 మలుపులు ఉన్నాయి. అందులో 19 మలుపులు అత్యంత ప్రమాదకరంగా మారి యమపురికి ద్వారాలు తెరిచి కూర్చున్నాయి. సూర్య తెలుగు దిన పత్రిక అందిస్తున్న ప్రత్యేక కథనం ద్వారా వివరాలిలా ఉన్నాయి.

### 46 కిలో మీటర్లు.. 290 గుంతలు..

163 హైవే రోడ్డు.. అప్పా జంక్షన్ నుంచి మన్నేగూడ వరకు 46 కిలో మీటర్లు రోడ్డు అధ్వానంగా మారింది. రోడ్డుపై మొత్తం 290 గుంతలు ఏర్పడ్డాయి. అందులో 25 పెద్ద గుంతులు, 265 చిన్న గుంతలు ఉన్నాయి. అడుగుకో గుంత గజానికో గోతి ఏర్పడటంతో వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం సాగిస్తున్నారు. రోడ్డు మధ్యలో, రోడ్డు పక్కన ఏర్పడిన ఈ గుంతలు మృత్యువును తలపిస్తున్నాయి. నాలుగేళ్ల కాలంలో ఇప్పటి వరకు 491 రోడ్డు ప్రమాదాలు జరిగాయి. అందులో 158 మంది మృతి చెందగా 477 మంది గాయపడ్డారు. రోడ్డు ప్రమాదల్లో ఎన్నో కుటుంబాలు చిన్నాబిన్నమయ్యాయి.

### అడుగుకో గుంతా గజానికో గొయ్యి..!

అప్పా జంక్షన్ నుంచి మన్నేగూడ వరకు అడుకో గుంత గజానికో గొయ్యి ఏర్పడటంతో ప్రయాణికులు ప్రణాలను అరచేతిలో పెట్టుకుని వెళుతున్నారు. చేవెళ్ల మండలం కేసారం–మల్కాపూర్ వద్ద, చేవెళ్లలోని కేసీఆర్ గార్డన్ ముందు పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. బస్తేపూర్ సమీపంలో, దామరగిద్ద గేట్ సమీపంలో గుంతలు ప్రమాదంగా మారాయి. బస్తేపూర్ గేట్ కల్వర్టు పక్కన, బస్తేపూర్–మీర్జాగూడ, ఖానాపూర్ గేట్ సమీపంలో రెండు పీట్ల వెడల్పు, మూడు పీట్ల పొడవు, అర పీటు లోతులో ఏర్పడిన గోతి డేంజర్‌గా మారింది.

### ఈ మలుపులు యమపురికి పిలుపులు..

అప్పా జంక్షన్ నుంచి మన్నేగూడ వరకు మొత్తం 66 రోడ్డు మలుపులు ఉన్నాయి. అందులో ప్రమాదకరమైన మలుపులు 19 వరకు ఉన్నాయి. అప్పా జంక్షన్ దాటాక రెండు మలుపులు, రాణె ఇంజన్‌వాల్స్, ఎనికెపల్లి చౌరస్తా, హిమాయత్‌నగర్, అజీజ్‌నగర్ పాత చౌరస్తా, చిలుకూరు మృగవని సమీపంలో రెండు రోడ్డు మలుపులు ఉన్నాయి. అజీజ్‌నగర్ పరిధిలోని డబుల్‌బెడ్‌రూమ్ నిర్మాణం పక్కనే మరో రోడ్డు మలుపు ప్రమాదాన్ని తలపిస్తుంది. వీఆర్‌కే వద్ద, గండిపేట చౌరస్తా వద్ద రెండు మలుపులున్నాయి. అజీజ్‌నగర్ మజీద్ వద్ద, ఎనికేపల్లి–అజీజ్‌నగర్ మధ్యన రోడ్డు మలుపు ప్రమాదభరింతగా మారింది. స్వామినారాయణ గురుకులం వద్ద రెండు రోడ్డు మలుపులు ప్రమాదాన్ని తలపిస్తున్నాయి. భాస్కర మెడికల్ కళాశాల, అమ్డాపూర్ గేట్, మొయినాబాద్ పీఎస్–మల్లన్నగుడి, ఎంపీడీవో కార్యాలయం–ఫ్లోర్‌మిల్ వద్ద రోడ్డు మలుపులు ప్రమాదాన్ని తలపిస్తున్నాయి. ప్రమాదాలను తలపిస్తున్నాయి. కనకమామిడి పాత రోడ్డు, కనకమామిడి, మిడి స్టేజి వదకద మలుపులు భయపెడుతోన్నాయి. చిన్నషాపూర్ గేట్ సమీపంలో రెండు మలుపులు, పక్కనే ఉన్న విద్యుత్‌సబ్‌స్టేషన్ మలుపు, గ్రీన్ ఫీల్డ్ రిసార్ట్స్, కేతిరెడ్డి గేట్ సమీపంలో, అప్పారెడ్డిగూడ–తోల్‌కట్టా మద్య మూడు మలుపలు యమపురిని తలపిస్తున్నాయి. ముడిమ్యాల స్టేజీ, అటవీ ప్రాంతం వద్ద రోడ్డు మలుపు, కందాడ, మల్కాపూర్ వద్ద రెండు రోడ్డు మలుపులు, కేసారం గేట్, చేవెళ్లకు రెండు కిలో మీటర్ల దూరంలో బృందావనం కాలనీ వద్ద మహేందర్‌రెడ్డి, జనరల్ ఆసుపత్రి, చేవెళ్లలోని షాబాద్ చౌరస్తా, బస్టేషన్, శంకర్‌పల్లి చౌరస్తా, కేజీఆర్ గార్డన్ సమీపంలో, ఇబ్రహీంపల్లి గేట్ సమీపంలో రెండు మలుపులు ప్రమాదంగా మారాయి. ఎస్వీ దాబా దామరగిద్ద, –బస్తేపూర్–మీర్జాగూడ–ఖానాపూర్ మూడు మలుపులు, ఖానాపూర్–ఆలూరు మధ్యన రెండు చోట్ల రోడ్డు మలుపులు డేంజర్‌గా మారాయి. ఆలూరు–అంతారం, చిట్టంపల్లి, అంతారం– కండ్లపల్లి మద్యన మూడు, అంతారం కండ్లపల్లి మద్యన రెండు, కండ్లపల్లి–మన్నేగూడ వ్వామద్యన రెండు చోట్ల రోడ్డు మలుపులు ప్రమాదంగా మారాయి.

### డేంజర్ స్పాట్‌లివే..

అప్పా జంక్షన్ నుంచి మన్నేగూడ వరకు మొత్తం 19 డేంజర్ స్పాట్‌లు ఉన్నాయి. మొయినాబాద్ మండలం రాణె ఇంజన్‌వాల్, ఎనికేపల్లి చౌరస్తా, హిమాయత్‌నగర్ చౌరస్తా, పాత అజీజ్‌నగర్ గేట్, కనకమామిడి, గ్రీన్‌ఫీల్డ్, తోల్‌కట్టా, చేవెళ్ల మండలంలోని కందవాడ, మల్కాపూర్, కేసారం సమీపంలోని రోడ్డు మలుపులు అత్యంత ప్రమాదకరంగా మారాయి. అలాగే షాబాద్ చౌరస్తా, శంకర్‌పల్లి చౌరస్తా, ఇబ్రహీంపల్లిగేడ్–మోడల్ కాలనీ, దామరగిద్ద గేట్, బస్తేపూర్, మీర్జాగూడ, ఖానాపూర్, ఆలూరు, అంతారం, కండ్లపల్లి గేట్ సమీపంలోని రోడ్డు మలుపులు డేంజర్ స్పాట్‌గా మారాయి. అత్యధికంగా రోడ్డు ప్రమాదాలు ఇవే ప్రాంతాల్లో జరుగుతున్నాయి.

### మలుపులు వద్ద మృత్యుఘోష..

రోడ్డు మలుపుల వద్ద మృత్యుఘోష వినిపిస్తోంది. నిండు నూరేళ్లు బతకాల్సిన వారంతా రోడ్డు ప్రమాదాల భారిన పడి అర్థాంతరంగా చస్తున్నారు. మలుపులు వద్ద మిన్నంటే రోధనలు, ఆర్థనాధాలు వినిపిస్తోన్నాయి. కొన్ని ఘటనలు పరిశీస్తే.. వికారాబాద్ నుంచి అతివేగంతో దూసుకు వస్తున్న కారు చేవెళ్ల మండలం అంతారం– ఆలూరు మధ్య రోడ్డు మలుపులో చెట్టుకు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో విజయవాడకు చెందిన ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులు దుర్మరణం చెందారు. ఇందులో ఓ విద్యార్థినీ, విద్యార్థి ఉన్నారు. ఆలూరు–ఖానాపూర్ రోడ్డు మలుపులోఆలూరు గ్రామానికి చెందిన యువకుడు దుర్మరణం చెందాడు. ఖానాపూర్–మీర్జాగూలో మధ్యలో రోడ్డు మలుపు వద్ద కారు బోల్తాపడి ఇద్దరు దుర్మరణం చెందారు. బస్తేపూర్ గేట్ వద్ద కల్వర్టు రోడ్డు మలుపు వద్ద చేవెళ్లకు చెందిన ఇద్దరు యువకులు దుర్మరణం చెందగా మరో యువకుడు తీవ్ర గాయాలతో బతికి బటయ పడ్డాడు. అదే స్పాట్‌లో రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న హస్తేపూర్‌కు చెందిన గోపాల్ అనే యువకుడు దుర్మరణం చెందాడు. దామరగిద్ద వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నగరానికి చెందిన ఇద్దరు అక్కడిక్కడే దుర్మరణం చెందారు. ఇబ్రహీంపల్లి గేట్ సమీపంలో లారీని ఓవర్‌టేక్ చేయబోయి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో విద్యుత్ లైన్‌మెన్ మృతి చెందాడు. కేసారం గేట్ సమీపంలో జరిగిన ప్రమాదంలో కారులో ఉన్న వ్యక్తి మృతి చెందాడు. మల్కాపూర్ స్టేజీ సమీపంలో ఆర్టీసీ బస్సు ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కొడంగల్‌కు చెందిన భార్య భర్త అక్కడిక్కడే దుర్మరణం చెందారు.. కందాడ స్టేడీ రోడ్డు మలుపులో కారు బోరు లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఓల్డ్ సిటీకి చెందిన నలుగురు అక్కడిక్కడే దుర్మరణం చెందారు. ముడిమ్యాల, కందాడ మూల మలుపు వద్ద సాఫ్ట్‌వేర్ ఉద్యోగి దుర్మరణం చెందాడు. చేవె మండల కేంద్రంలోని స్ఫూర్తి రెస్టారెంట్ సమీపంలో మణికొండకు చెందిన వ్యక్తి కారు బోల్తాపడిన ఘటనలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మృతి చెందాడు. మొయినాబాద్ మండలం ఎనికెపల్లి స్టేజి జరిగిన రోడ్డు ప్రమాదంలో సంగారెడ్డి పరిధిలోని బీరండూగకు చెందిన రాంబాబు మృతి చెందాడు. ఇదే స్థలంలో హైదరాబాద్‌కు చెందిన షరీఫ్ వ్య మృత్యువాత పడ్డాడు. జేబీఐటీ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గుల్బర్గకు చెందిన దస్తగిరి, తాజ్ హోట్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఫీరం చెరువుకు చెందిన మంగళి బాలయ్య దుర్మరణం చెందాడు. అజీజ్‌నగర్ మూల మలుపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో చేవెళ్ల మండలం తంగెడపల్లికి చెందిన భవిత వృతి చెందింది. చిన్నషాపూర్ మూల మలుపు వద్ద బండ్లగూడకు చెందిన కార్తీక్‌రెడ్డి, హైదరాబాద్‌కు చెందిన ప్రసాద్‌కు కుమార్ అక్కడిక్కడే దుర్మరణం చెందారు. 2023 డిసెంబర్ 21న పూడూరు మండలం కండ్లపల్లి గేట్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు దుర్మరణం చెందాడు ఇదే స్థలంలో ఇప్పటి వరకు 25మంది మృతి చెందగా 30 మంది గాయపడ్డారు. ఈ ఏడాది ఆలూరు గేట్ వద్ద ఆరుగురు దుర్మరణం చెందగా తాజాగా మీర్జాగూడ వద్ద 19 మంది దుర్మరణం చెందారు.

### సమన్వయ లోపం.. ప్రయాణికులకు శాపం..

హైదరాబాద్– బీజాపూర్ రోడ్డుగా ఉన్న అప్పా జంక్షన్ టూ మన్నేగూడ వయా పరిగి రోడ్డును 2018 సంవత్సరంలో నేషనల్ హైవేగా 163గా కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. అప్పట్పి వరకు ఆర్‌అండ్‌బి అధికారుల ఆధీనంలో ఉన్న ఈ రోడ్డు ఎన్‌హెచ్ –163గా ప్రకటించడంతో ఆర్‌అండ్‌బి అధికారులు పక్కకు తప్పుకున్నారు. నాటి నుంచి నేటి వరకు రోడ్డుపైన ఏర్పడిన గుంతల్లో కనీసం గంపెడు మట్టి కూడ పోయలేదు. రోడ్డుపై ఏర్పడిన గుంతుల్లో పడి ఎందరో ప్రాణాలను కోల్పోతున్నారు.

### ఎందుకీ నిర్లక్ష్యం..

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు ఈ రోడ్డుపైనే తరచూ ప్రయాణిస్తున్నారు. ఈ రోడ్డు విస్తరణ జరగక పోవడం అనేక మంది ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. అయినా ప్రజా ప్రతినిధుల్లో చలనం రావడం లేదు. రాష్ట్రంలో అనే రోడ్లు విస్తరణ జరిగి అభివృద్ధి జరిగినా..? హైదరాబాద్ బీజాపూర్ రోడ్డు అభివృద్ధికి నోచుకోవడం లేదు. నిజాం కాలంలో వేసిన ఈ రోడ్డు మరమ్మత్తులకే పరిమితం అవుతోంది. ఈరోడ్డు అభివృద్ధికి నోచుకోకపోవడానికి ప్రధాన కారణం ఇప్పటి పాలించిన ప్రజాప్రతినిధులతోపాటు ప్రస్తుత పాలకుల నిర్లక్ష్యమే కారణం అని ఈ ప్రాంత వాసులు, వాహన వాదులు పేర్కొంటున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రోడ్డు గురించి పట్టింపు లేదు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాడిన తర్వాత నైనా రోడ్డు అభివృద్ధి చెందుతుందనుకుంటే ఇప్పటి జరగలేదు. తెలం గాణ రాష్ట్రం ఏర్పాడిన తర్వాత గత పదేళ్లు పాలిం చిన పాలకులలు పట్టలేదు. ప్రస్తుత పాలకులు సైతం రోడ్డు విస్తరణ జరగడం లేదు.

### మహామహులు ప్రయాణించినా?

ఈ రోడ్డుపై ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన మహామహులు ప్రయాణించారు. కానీ.. అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. కీలక పదవులు అనువించిన వారు కూడ ఈ రోడ్డు కోసం పట్టించుకున్న దాఖలాలు లేవంటున్నారు. పరిగి నియోజకవ్గార్గానికి చెందిన కమతం రాంరెడ్డి మంత్రిగా పని చేశారు. ఇదే నియోజకవర్గంకు చెందిన హరిశ్వర్‌రెడ్డి డిప్యూటి స్పీకర్‌గా పని చేశారు. వికారాబాద్ నియోజకర్గానికి చెందిన ఎ. చంద్రశేఖర్ రెండు పర్యాయాలు మంత్రిగా పని చేశారు. ప్రసుత్తం స్పీకర్‌గా పని చేస్తున్న గడ్డం ప్రసాద్‌కుమార్ గతంలో మంత్రిగా పని చేశారు. తాండూర్ నియోజకవర్గానికి చెందిన దివంగతులు మాణిక్‌రావు, చంద్రశేఖర్ మంత్రిగా పనిచేశారు. తర్వాత పట్నం మహేందర్‌రెడ్డి సైతం మంత్రిగా పనిచేశారు. చేవెళ్ల అసెంబ్లీ శాసన సభ స్థానం నుంచి పట్లోళ్ల ఇంద్రారెడ్డి మూడు సార్లు మంత్రిగా పనిచేశారు. తర్వాత ఆయన సతీమణీ సబితా ఇంద్రారెడ్డి మూడు పర్యాయాలు మంత్రిగా పనిచేశారు. చేవెళ్ల ఎంపీగా దివంగత సూదిని సూదిని జైపాల్‌రెడ్డి పనిచేశారు. గడ్డం రంజిత్‌రెడ్డి ఒకసారి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఒకసారి ఎంపీగా పనిచేశారు. ప్రస్తుతం మరోసారి ఎంపీగా కొనసాగుతున్నారు. పట్నం సునితారెడ్డి మూడు పర్యాయాలు జడ్పీ చైర్‌పర్సన్‌గా పనిచేశారు. కేఎస్ రత్నం జడ్పీ చైర్మన్‌గా, చేవెళ్ల ఎమ్మెల్యేగా పనిచేశారు. ఇదంతా గతం కాగా ప్రస్తుతం రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి కొడంగల్ నియోజకవర్గానికి ప్రాతినిథ్యం మహిస్తున్నారు. ఆయనతో పాటు ప్రస్తుతం చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్, తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, అధికార పార్టీలోనే ఉన్నారు. వీరంతా ఇదే రోడ్డుపై ప్రయాణం సాగిస్తున్నారు. కానీ.. రోడ్డు విస్తరణకు నోచుకోవడంలేదు. ఇప్పటికైనా పాలకులు స్పందించి రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేసేలా చూడాల్సిన అవసరం ఉందని ఉమ్మడి జిల్లా ప్రజలు గుర్తు చేస్తున్నారు.

**ఎన్‌హెచ్–163 రహదారి వివరాలు..**

**రహదారి పొడవు : 46 కిలో మీటర్లు**

**సేకరిస్తున్న భూమి : 145.42 హెక్టార్లు**

**నిర్మాణ వ్యయం : రూ.928.41 కోట్లు**

**అండర్‌పాసులు : 18**

**బైపాసులు : 02**

**శంకుస్థాపన తేది : 29–04– 2022**

**శంఖుస్థాపన చేసిన మంత్రి : కేంద్ర రోడ్డు రవాణాశాఖ, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ**

### సీఎం సారు.. స్పీకర్ గారు జర పట్టించుకోండి..!

రోడ్డు విస్తరణ పనులకు సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఈ ప్రాంత ప్రజలు గంపెడాశలు పెట్టుకున్నారు. రోడ్డు విస్తరణలో కాలయాపన జరుగుతోంది. ఇదే జిల్లాకు చెందిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సైతం నిత్యం ఇదే రోడ్డుపై ప్రయాణిస్తున్నాడు. రోడ్డు విస్తరణకు సంబంధించి ప్రత్యేక చొరవ తీసుకుంటారని ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. సీఎం, స్పీకర్ రోడ్డు విస్తరణ పనులు త్వరగా చేపట్టి, పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### హై'వే'కు తొలిగిన అడ్డంకులు..

టీఎస్‌పీఏ జంక్షన్ నుంచి మన్నేగూడ వరకు (ఎన్‌హెచ్–163) నిర్మిం చనున్న 4 లైన్ల రహదారి పనులకు ఎట్టకేలకు అడ్డంకులు తొలగాయి. అడుగడుగునా ఏర్పడుతున్న అవాంతరాల నుంచి బయటపడనుంది. రోడ్డు విస్తరణలో... చెట్ల తొలగింపులో కోర్టు కేసుతో పనులు నిలిచిపోయాయి. దీంతో ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరిగాయి. 'సేవ్ బనియన్స్ సంస్థకు చెందిన పర్యావర వేత్తలతో చర్చలు సపలమయ్యాయి. 765 చెట్లు కాపాడుతామని, 150 చెట్లు ట్రామే రీ లొకేట్ చేస్తామని హామీ ఇవ్వడంతో పర్యావరణ వేత్తలు కేసును విత్‌డ్రా చేసుకున్నారు. 80 శాతం చెట్లను పూర్తి స్థాయిలో కాపాడేలా 20 శాతం చెట్లను రీ లొకేట్ చేసేలా ఆలైన్ మెంట్‌లో మార్పులు చేశారు. ఈ మేరకు అలైన్ మెంట్‌లో మార్పులకు సంబంధించిన పూర్తి స్థాయి రిపోర్టును ఎన్జీటీకి సమర్పించారు. ఏడాదిన్నరలోగా రోడ్డు నిర్మాణం పూర్తి చేసేలా ఎన్‌హెచ్ఏఐ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

### కొనసాగుతున్న బైపాస్ పనులు..

మర్రి చెట్ల కారణంగా హైవే పనులు నిలిచిపోగా అండర్ పాస్ పనులు కొనసాగుతున్నాయి. 46 కిలో మీటర్ల పరిధిలో 18 అండర్ పాస్ బ్రిడ్జిలను నిర్మించనున్నారు. చేవెళ్ల, మొయినాబాద్ ప్రాంతాల్లో బైపాస్ పనులు కొనసాగుతున్నాయి. మొయినాబాద్ వద్ద 4.35 కిలో మీటర్ల మేర, చేవెళ్ల వద్ద 6.35 కిలో మీటర్ల మేర బైపాస్ రోడ్లను నిర్మిస్తున్నారు. బైపాస్ మధ్యలో అండర్‌పాస్‌లు నిర్మిస్తున్నారు.

### ఐదేళ్లలో 379 ఆర్టీసీ ప్రమాదాలు..

అప్పా జంక్షన్ నుంచి మన్నేగూడ వరకు ఐదేళ్లలో 379 ఆర్టీసీ ప్రమాదాలు జరిగాయి. అందులో 113 మంది దుర్మరణం చెందగా 284 మంది గాయపడ్డారు. ఇప్పటి వరకు ఎప్పుడు జరగని విధంగా ఎవరూ ఊహించిన తీరులో అతి పెద్ద రోడ్డు ప్రమాదం సోమవారం చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద చోటు చేసుకుంది. కంకర లోడుతో వస్తున్న టిప్పర్ తాండూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును అతివేగంతో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 19 మంది దుర్మరణం చెందారు. 25 మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులకు చికిత్సలు అందుతున్నాయి. ఆర్టీసీ బస్సులో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కుంచుకుంటున్నారు. పిట్‌నెస్ లేని, కాలం చెల్లిన వాహనాలను నడిపిస్తుండటంతో రోడ్డు ప్రమాదాలు తరచూ చోటు చేసుకుంటున్నాయి.



హైవే రోడ్డుకు ఇరువైపులా ఉన్న మర్రి చెట్లు ఇవే

# హెూం గార్డ్ అధికారి సిహెచ్. శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాము...

### జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 04):** జిల్లా పోలీస్ కార్యలయంలోని MT సెక్షన్ (మోటార్ ట్రాన్స్‌పోర్ట్ సెక్షన్)లో విధులు నిర్వహిస్తూ, అకాల మరణం చెందిన హెూం గార్డ్ అధికారి సిహెచ్. శ్రీనివాస్ కుటుంబ సభ్యులను జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి పరామర్శించి, వారికి అండగా ఉంటామని పూర్తి భరోసా కల్పించారు. శ్రీనివాస్ హఠాత్తు మరణం తమను తీవ్రంగా కలచివేసిందని, ఇది పోలీస్ శాఖకు కూడా తీరని లోటు అని ఆయన పేర్కొన్నారు. మృతుని మరణానికి సంబంధించి ఉన్న అనుమానాలు, ఆందోళనలను దృష్టిలో ఉంచుకుని, శ్రీనివాస్ విధులు నిర్వహిస్తున్న ప్రాంతంలో



కరెంట్ షాక్‌కు గురై మరణించారా లేదా మరేదైనా ఇతర కారణంతో మృతి చెందారా అనే విషయంపై దర్యాప్తు జరుగుతోందని ఆయన స్పష్టం చేశారు. ఈ కేసులో వాస్తవాలు తెలుసుకోవడానికి శాస్త్రీయ పద్ధతి అయిన PME (పోస్ట్ మార్టం ఎగ్జామినేషన్) తుది నివేదిక కీలకం అవుతుందని, ఆ నివేదిక వచ్చేవరకు ఎలాంటి ముందస్తు నిర్ధారణకు రావద్దని సూచించారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు ఎవరూ కూడా అధైర్యపడకుండా, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పోలీస్ డిపార్ట్మెంట్ తరఫున ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటామని, కేసు దర్యాప్తు విషయంలో మరియు శాఖ పరమైన సాధ్యమైన అన్ని విధాలా సహకారం అందించడానికి తాము అందుబాటులో ఉంటామని వ్యక్తిగతంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, వికారాబాద్ ఇన్స్పెక్టర్ భీమ్ కుమార్, ఇతర అధికారులు కుడా పాల్గొన్నారు.

# చేవెళ్ల రోడ్డు ప్రమాదంపై లంబాడి హక్కుల పోరాట సమితి ఆగ్రహం...

- ప్రజల ప్రాణాలు పోతున్న పట్టించుకోని ప్రభుత్వం
- ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి, భారత్ ముక్తి మోర్చా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాయక్



దోమ, మేజర్ న్యూస్ (నవంబర్ 04): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం లో 22 మంది మృతి చెందిన ఘటన పై ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి, భారత్ ముక్తి మోర్చా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాయక్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,వారి ఆత్మలకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్తించారు. గోవింద్ నాయక్ మాట్లాడుతూ.... “అప్ప జంక్షన్ నుండి బీజపూర్ హైవే రోడ్డు పనులు సంత్సరాలుగా నిలిచిపోయాయి. ప్రజలు ప్రాణాలను పణంగా పెట్టి ప్రయాణం చేస్తున్నారు. గతంలో టీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలోనూ ఈ ఈ రోడ్డు సమస్య పై ఇలాంటి చర్యలు తీసుకోలేదు ప్రభుత్వాలు,” అని విమర్శించారు. ఈ ఘటనకు ఎవరు బాధ్యత వహించాలి.? ముమ్మాటికీ ప్రభుత్వానిదే భాద్యత. అదేవిదంగా, ఈ ప్రమాదంలో ఒకే కుటుంబంలో ముగ్గురు అక్కాచెల్లెలు, కొన్ని కుటుంబాలో తల్లిదండ్రులు చనిపోవడంతో పిల్లలు అనాథలుగా మారడం ఎంతో దారుణం అని పేర్కొన్నారు.”ఇదే సంఘటన రాజకీయ నాయకుల కుటుంబంలో జరుగుతే ఎలా ఉంటాది వెంటనే రోడ్డు పనులు ప్రారంభించేవారు. కానీ సామాన్య ప్రజల ప్రాణాలు పోతున్న విలువ ఇవ్వడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. మన్నెగూడ నుండి హైదరాబాద్ వరకు రోడ్డు పరిస్థితి అత్యంత దారుణంగా ఉన్నది వాహనాలు ట్రాఫిక్ మాదిరిగా నెమ్మదిగా కదులుతూన్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. వేరే జిల్లాలో రోడ్డులు రెండు మూడు వందల కిలోమీటర్లు వరకు హైవేలు, నాలుగు, నాలుగు లైన్ల రోడ్డులు ఉన్నాయి. కానీ ఇక్కడ ఎమ్మెల్యే, ఎంపీలు ఎమి ఎరుగనట్టు మన్ను తిన్న పాములెక్క వ్యవహారిస్తున్నారు, ఇప్పటికైనా మన్నెగూడ నుండి అప్పా జంక్షన్ వరకు నాలుగు లైన్ల రోడ్డును ప్రారంభించి సామాన్య ప్రజల ప్రాణాలు కాపాడాలని ప్రజల ప్రాణాలతో ఆదుకోవద్దని” గోవింద్ నాయక్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు.

# సేవా భావంతో సమాజ మార్పుకు యువత ముందుండాలి

- ఏసీపీ వెంకటరెడ్డి
- ఘనంగా ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరం ముగింపు

కీసర, మేజర్ న్యూస్ (నవంబర్ 4): మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్లు నిర్వహించిన శీతాకాల ప్రత్యేక శిబిరం రాంపల్లి గ్రామంలో మంగళవారం విజయవంతంగా ముగిసింది. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఈ గ్రామంలో అక్టోబర్ 29 నుంచి నవంబర్ 4 వరకు ఏడు రోజులపాటు శిబిరం కొనసాగింది. ఈ శిబిరంలో విద్యార్థులు గ్రామ పరిశుభ్రత, ఆరోగ్య అవగాహన, ప్లాస్టిక్ నిషేధం, సామాజిక సేవ, నేత్ర వైద్య శిబిరం, పర్యావరణ పరిరక్షణ వంటి పలు కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ ప్రజలతో అనుబంధం పెంచుకుంటూ విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుషాయిగూడ ఏసీపీ వెంకటరెడ్డి, కీసర సీఐ ఆంజనేయులు, కళాశాల ప్రిన్సిపాల్ బండి రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ వెంకటరెడ్డి మాట్లాడుతూ,..“విద్యార్థులు సమాజంలో మార్పు తీసుకురాగల శక్తి. సేవా భావం మనిషిని ఉన్నతుడిని చేస్తుంది. గ్రామాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ప్రశంసనీయం,” అన్నారు. సీఐ ఆంజనేయులు మాట్లాడుతూ,..“యువతలో సేవా మనసు పెంపొందాలి. చిన్న సేవా కార్యక్రమాల ద్వారానే పెద్ద మార్పులు సాధ్యమవుతాయి. దేశ



భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది,” అని విద్యార్థులను ఉత్సాహపరిచారు.

ప్రిన్సిపాల్ బండి రాజు మాట్లాడుతూ,..“ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థులు చదువుతో పాటు సామాజిక బాధ్యత నేర్చుకుంటారు. గ్రామీణ ప్రజలతో మమేకం కావడం ద్వారా వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుంది,” అన్నారు. ఈ సందర్భంగా కీసర మండల విద్యాధికారి జమదగ్ని, ఎన్ఎస్ఎస్ స్వయం సేవకుల చేత “సమాజ సేవను నిరంతరం కొనసాగిస్తాం” అని ప్రతిజ్ఞ చేయించారు. శిబిరాన్ని పురుషుల యూనిట్లకు డాక్టర్ జి.ఎన్. జగన్, డాక్టర్ ఎడ్ల ప్రదీప్, మహిళా యూనిట్‌కు డాక్టర్ హరిత ప్రోగ్రామ్ ఆఫీసర్లుగా నిర్వహించారు. గ్రామ ప్రజల సహకారంతో శిబిరం ఘనంగా పూర్తయింది.

## తన్నీరు సత్యనారాయణ రావుకు నివాళులు



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 04) :** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తండ్రి సత్యనారాయణరావు మృతిచెందిన సందర్భంగా మంగళవారం పలువురు నాయకులు సంతాపం తెలిపారు. పోచారం మున్సిపాలిటీ సంస్కృతి టౌన్‌షిప్ అసోసియేషన్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ బెజ్జంకి హరిప్రసాద్ రావు, మాజీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్డి నాయక్‌లు హరీశ్‌రావు, ఆయన సోదరుడు మహేష్ రావులను కలుసుకున్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల దగ్గర జరిగిన బస్ ప్రమాదంలో మృతి వాత పడ్డ కుటుంబాలకు నేడు చెక్‌లు పంపిణీ....

- ఒక్కొక్కరి తరపున 7లక్షల చొప్పున పంపిణీకి ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం
- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, కలెక్టర్ జైన్, చేతుల మీదిగా పంపిణీ కానున్న చెక్‌లు



**తాండూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 04):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం మీర్జా గూడ దగ్గర రెండు రోజుల క్రితం ఘోరంగా జరిగిన బస్ ప్రమాదం దుర్ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ ఘోర టెర్రర్ ప్రమాదంలో మొత్తం 19 మంది మృతి చెందాగా తాండూరు నియోజకవర్గంకు చెందిన వారే 13మంది ఉన్న విషయం తెలిసిందే. మృతి చెందిన ఒక్కొక్కరికి రాష్ట్ర ప్రభుత్వం ఏడు లక్షల రూపాయల చొప్పున వారి వారి కుటుంబాలకు చెక్‌ల రూపంలో అందించనుంది. ఇందులో భాగంగానే నేడు బుధవారం నాడు తాండూరు నియోజకవర్గం లోని బాధిత కుటుంబాలకు చెక్ లు అందివ్వనున్నారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చేతుల మీదిగా చెక్‌లు పంపిణీ చేయనున్నారు. ముందుగా ఇందిరమ్మ కాలనీ, గౌతపూర్ రోడ్, వాల్మీకి నగర్, బృందావనం కాలనీ, పాత తాండూరు, హాజీపూర్, లక్ష్మి నారాయణ పూర్, పెర్కం పల్లీ, గ్రామాలకు వెళ్లి చెక్‌లు అందించనున్నారు. అలాగే మిగితా ప్రాంతాలలో ఉన్న బాధిత కుటుంబాలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం తరపున చెక్ అందించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

## విద్యాసంస్థలను కొడంగల్‌లోనే ఏర్పాటు చేయాలి

### జేఏసీ ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన



కొడంగల్, మేజర్‌న్యూస్ (నవంబరు 4): మెడికల్ కళాశాల, ఇంటిగ్రేటేడ్ గురుకులాలను ఇతర ప్రాంతాలకు తరలించొద్దని కొడంగల్ అభివృద్ధి, పరిరక్షణ ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో నిరసనలు కొనసాగుతున్నాయి. విద్యాసంస్థలను కొడంగల్‌లోనే ఏర్పాటు చేయాలని మంగళవారం కళ్లకు గంతలు కట్టుకొని అంబేడ్కర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. గత 25 రోజులుగా నిరసనలు తెలుపుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా శంకుస్థాపన చేసిన ప్రాంతంలోనే విద్యాసంస్థలను ఏర్పాటు చేసేంత వరకు జేఏసీ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కో కన్వీనర్ జీ.సురేశ్‌కుమార్, ఎరన్‌పల్లి శ్రీనివాస్, పవన్‌లాహోటి, డాక్టర్ నవాజ్, భీమరాజు, సూర్యనాయక్, యు.రమేశ్‌బాబు, మాసాని వెంకటయ్య, సుందర్, లాలయ్య, లాల్యానాయక్, తుకారం, రుక్మోద్దీన్, వికార్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో భారీ మెజార్టీతో కాంగ్రెస్ గెలుపు ఖాయం :టీపీసీసీ ప్రధానకార్యదర్శి ఏనుగు జంగారెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్( నవంబర్ 04):జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలుపు ఖాయమని టీపీసీసీ ప్రధానకార్యదర్శి ఏనుగు జంగారెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భాగంగా మంగళవారం సోమాజిగూడ డివిజన్‌లో కందుకూరు మండల కాంగ్రెస్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని చేతి గుర్తుకు ఓటు వేసి నవీన్‌యాదవ్‌ను గెలిపించాలని ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి ఏఎంసీ చైర్మన్ కృష్ణ నాయక్, సింగిల్ విండో చైర్మన్ వెంకట్రామ్‌రెడ్డి,ఏఎంసీ డైరెక్టర్లు కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రశాంత్ కుమార్, రాణప్రతాప్‌రెడ్డి,సరికొండ పాండు, జగన్, పాండు గౌడ్, గోపాల్‌రెడ్డి, సౌడపు వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదం దురదృష్టకరం

- మృతుల ఆత్మకు శాంతి చేకూరాలి
- ఏడాదిలో రోడ్డు పూర్తి చేసేందుకు కృషి
- యూట్యూబ్ ఛానళ్లు, ఆన్‌లైన్ పేపర్లు తప్పుడు ప్రచారాలు మానుకోవాలి
- ఎమ్మెల్యే కాలె యాదయ్య వెల్లడి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 4): రోడ్డు ప్రమాదం దురదృష్టకరమని, ప్రమాదంలో 19మంది ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని, వారి ప్రాణాలను తెచ్చి ఇవ్వలేమని, మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మంగళవారం చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అప్పా జంక్షన్–చిట్టెంపల్లి గేట్ వరకు 46కిలో మీటర్ల మేర చేవెళ్ల నియోజకవర్గ పరిధికి వస్తుందని, రోడ్డు బాధ్యత స్థానిక నాయకులతో అప్రమత్తమై వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. చిట్టెంపల్లి గేట్ నుంచి మన్నెగూడ వరకు పరిగి పరిధిలోకి వస్తుందని అక్కడ ఎమ్మెల్యేతో కలిసి పనులను త్వరగా పూర్తి చేసే బాధ్యత తీసుకుంటామన్నారు. ఆనాటి ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్‌కు రహదారి నిర్మాణం కోసం వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఈసందర్భంగా గుర్తు చేశారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డికి రోడ్డు నిర్మాణం కోసం ప్రతిపాదనలు ఇవ్వడం జరిగిందని చెప్పారు. అప్పుడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్–బీజాపూర్ జాతీయ రహదారి నిర్మాణంకు నిధులు మంజూరు చేసిందని, నాటి కేంద్రమంత్రి జైపాల్‌రెడ్డి సైతం రోడ్డు నిర్మాణంకు కృషి చేశారన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం, గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్ర రవాణా శాఖ మంత్రి కలిసి జాతీయ రహదారిగా రూపాంతరం చెందిందన్నారు. రోడ్డు విస్తరణ సమయానికి పర్యావరణ ప్రేమికులు ఎన్‌జీటీలో కేసు వేయడంతో రోడ్డు విస్తరణ పనుల్లో కాలయాపన జరిగిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కృషి వల్ల అక్టోబర్ 31న కేసు వికెట్ చేసినట్లు తెలిపారు. రోడ్డుపై అపోహాలు వద్దని, ఎన్ఓసి అవసరం లేదని, రోడ్డు నిర్మాణంకు 18నెలలు గడువున్న ఏడాది లోపల పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. యూట్యూబ్ ఛానల్స్, ఆన్‌లైన్ పేపర్లు తప్పుడు వార్తలు వ్రాసి ప్రజల మనోభావాలు దెబ్బతీయొద్దన్నారు. సమాజంలో అణగారిన సమస్యలు వెలికి తీసి మంచి సందేశం ఇవ్వాలని సూచించారు. ఈసమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బి ఎం సి మాజీ మేయర్ కాంగ్రెస్ ప్రచారంలో వేగం పెంచింది



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 04): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని వేగవంతం చేసింది. మంగళవారం నాడు రహమత్‌నగర్ డివిజన్‌లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బి ఎం సి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..జనా భిమానం కాంగ్రెస్ వైపే ఉంది. రాబోయే ఉప ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికి, పారదర్శకతకు ఓటు వేయాలని కోరారు. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ...జూబ్లీహిల్స్‌లో ప్రజల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించనుంది అని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, కృష్ణ రెడ్డి, నయనా చారి, గిరి ముదిరాజ్, రాకేశ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## చీఫ్ జస్టిస్ గవాయిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రావుగళ్ళ బాబు మాదిగ**



కందుకూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 04): సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గావాయిపై దాడి చేసిన దుండగుడిని వెంటనే శిక్షించాలని రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు రావుగళ్ల బాబు మాదిగ డిమాండ్ చేశారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు సుప్రీంకోర్టు అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి గవాయిపై దాడి చేసిన దుండగుని తక్షణమే అరెస్టు చేయాలని కోరుతూ ఈనెల 17న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంగళవారం కందుకూరు మండలం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, అనుబంధ సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దాడి జరిగి 28 రోజులు గడుస్తున్న ఇప్పటిదాకా ఎవరు స్పందించలేదని ఢిల్లీలో మానవ హక్కుల కమిషన్ తక్షణమే స్పందించి సుమోటగా కేసు స్వీకరించి దాడి చేసిన మతోన్మాద శక్తులు ఎవరున్నా తక్షణమే విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకొని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎక్కడైతే అవమానం జరిగిందో అక్కడే భారీ దళిత ఆత్మగౌర ప్రదర్శన చేయబోతున్నామని, ఇదే దాడి అగ్రకులాలపై జరిగితే ఇప్పటికీ వరకు తక్షణమే చర్యలు ఉండేవని, దళితుడు కాబట్టే ప్రధానమంత్రి, రాష్ట్రపతి చర్యలు తీసుకోలేదన్నారు. ఇలాంటి దాడులు మళ్లీ ఉత్పన్నం కావద్దంటే తక్షణమే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లెపల్లి కృష్ణ మాదిగ,మండల ఎమ్మార్పీఎస్ మల్లేపల్లి కృష్ణ మాదిగ, అందుగుల కృష్ణ మాదిగ, కొమ్మ గళ్ళ జంగయ్య, కొమ్మగళ్ళ నరసింహ, యాదయ్య, జంగయ్య, ఆలేటికృష్ణ, మంద ప్రవీణ్, జి వెంకటయ్య, రాయచెట్టి శ్రీనివాస్, దండు రాజశేఖర్, దండు విక్కి, మల్లెపల్లి , మల్లెపల్లి ప్రవీణ్, రంగని కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల 44 కోడ్ విధానాన్ని రద్దు చేయాలి



శంషాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 04) : శంషాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో 10, 11 న జరగబోయే సిఐటియు జిల్లా నాల్గవ మహాసభను విజయవంతం చేయాలని వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు శంషాబాద్ మండలం నాయకుడు జె సామెల శంషాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షుడు ప్రవీణ్ డి నాగేష్ జయేందర్ తదితర మున్సిపాలిటీ కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు మండల నాయకుడు జె సామెల్ మాట్లాడుతూ... కార్మికులకు యొక్క చట్టాలను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వం కార్మికుల పట్ల చిత్తశుద్ధితో పనిచేయాలని అన్నారు. కార్మికులకు ఉన్న 44 చట్టాలను ఇప్పుడు కేంద్ర బిజెపి ప్రభుత్వం నాలుగు కోడ్ లుగా మార్చి కార్మికులకు తీరని అన్యాయం చేస్తుందని ఆయన ఖండించారు. ఇలాగే కొనసాగితే కార్మికులకు ఉన్న హక్కులు పూర్తిగా పోతాయని ఈ విధానాన్ని వెనక్కి తీసుకొని కార్మికుల న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ జిల్లా మహాసభలో ఈ నాలుగవ జిల్లా మహాసభలో కేంద్ర ప్రభుత్వ రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై తీర్మానాలు చేసి మరో ఉద్యమాలకు సన్నధారవుతామని అన్నారు ఈ కార్యక్రమంలో ఇందిరా రవి తదితర కార్మికులందరూ పాల్గొన్నారు.

## విధ్యార్ధుల భవిష్యత్తు మార్గదర్శకంలో ఉపాధ్యాయులు పాత్ర కీలకం

**రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



శంషాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 04) : నర్కుడ జెడ్పీహెచ్ఎస్ జడ్పీ.హెచ్చా. ఎస్ పాఠశాల హెడ్ మాస్టర్ రాంరెడ్డి పదవీ విరమణ నర్కుడలోని మహాలక్ష్మి గార్డెన్స్లో ఘనంగా సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాంరెడ్డి సార్ విద్యారంగానికి చేసిన సేవలను, ఆయన నిబద్ధతను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఈ సందర్భంగా కొనియాడారు. విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శనం చేసే గురువుల పాత్ర అత్యంత కీలకమని, సమాజంలో వారికి ప్రత్యేక గౌరవం ఉంటుందని ఆయన ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా రాంరెడ్డిని శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. రాంరెడ్డి సార్ కి సుదీర్ఘ, ఆరోగ్యకరమైన పదవీ విరమణ జీవితం గడపాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## నారాయణ హై స్కూల్లో ఘనంగా క్రీడా మహోత్సవాలు



శంకర్పల్లి మేజర్ న్యూస్ (నవంబర్ 5) పాఠశాలల్లో విద్యార్థులకు చదువుతోపాటు క్రీడా రంగంలో కూడా రాణించేలా ఉపాధ్యాయులు చొరవ చూపాలని పిఎసిఎస్ చైర్మన్ శశిధర్ రెడ్డి, శంకర్పల్లి ఎస్ఐలు శ్రీశైలం, దేవేందర్ అన్నారు. మంగళవారం రోజున శంకరపల్లి పట్టణ కేంద్రంలోని నారాయణ పాఠశాలలో క్రీడా మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని, వారు మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాలల్లో చదువుతోపాటు క్రమశిక్షణ, క్రీడారంగంలో నైపుణ్యత నేర్పించాలని అన్నారు. శారీరక వ్యాయామానికి క్రీడలు ఎంతో అవసరమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ జి ఎం గోపాల్ రెడ్డి, ఏజిఎం వల్లి కుమార్, కోఆర్డినేటర్ కనకరాజు, అనూష, వనిత, నారాయణ బ్రాంచ్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు దివ్య, స్వర్ణ, రాణి, లక్ష్మణ్, వైస్ ప్రిన్సిపల్ ఏవోస్ తదితరులు పాల్గొన్నారు.

# సత్యనారాయణ కాలనీలో వైన్ షాప్ కోసం అక్రమ నిర్మాణం

● ప్రజల్లో ఆగ్రహం ● మాజీ చైర్మన్ చంద్రారెడ్డి కమిషనర్లకు ఫిర్యాదు




కీసర,మేజర్ న్యూస్ (నవంబర్, 04):నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ కాలనీ సర్వే నంబర్ 133 వద్ద వైన్ షాప్ కోసం జరుగుతున్న అక్రమ నిర్మాణంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి కాలనీ వాసులతో కలిసి మంగళవారం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్, అలాగే ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్, తెలంగాణ ప్రభుత్వం కి విన్నప పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి పేర్కొంటూ,.. సర్వే నంబర్ 133లోని ప్లాట్ నంబర్లు 5, 6, 7, 8, 10 వద్ద మున్సిపల్ అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణం కొనసాగుతోంది. ఈ నిర్మాణం కొత్తగా ప్రతిపాదించిన వైన్ షాప్ కోసం జరుగుతోందని ఆయన తెలిపారు. ప్రజలు నివసిస్తున్న కాలనీల మధ్యలో, పాఠశాలలు, ఆసుపత్రులు, బస్టాండ్ సమీపంలో వైన్ షాప్ నిర్మాణం జరగడం ప్రభుత్వ నియమాలకు విరుద్ధమని, ఇది ప్రజల భద్రతను, శాంతిని దెబ్బతీసే చర్య అని ఆయన పేర్కొన్నారు.

సత్యనారాయణ కాలనీ పరిసరాల్లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్, క్రాంతి చిల్డ్రన్స్ హాస్పిటల్, బస్టాండ్, శుక్రవారం మార్కెట్ సంత, అలాగే నందమూరి



తారక రామారావు, దొడ్డి కొమరయ్య విగ్రహాలు ఉన్నాయని చంద్రా రెడ్డి తెలిపారు. ఈ మార్గం గుండా ప్రతిరోజూ విద్యార్థులు, మహిళలు, ఉద్యోగస్తులు వెళ్తుంటారని, ఇలాంటి ప్రదేశంలో వైన్ షాప్ ఏర్పాటు చేయడం సామాజికంగా అనర్థమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

సుమారు 400 కుటుంబాలు ఈ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ ఉన్నాయని. నాగారం మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణంపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో స్థానికులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారని ఆయన పేర్కొన్నారు. ప్రజలతో కలిసి ఆయన మున్సిపల్ శాఖకు, కలెక్టర్ కార్యాలయానికి కూడా ఫిర్యాదులు సమర్పించి, తక్షణమే నిర్మాణాన్ని నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు ఎం.డి. గౌస్, రెడ్యా నాయక్, నాగరాజు, చిరంజీవి, పుండరీకం తో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

# కొడంగల్ మండల వ్యవసాయ అధికారిణిగా శ్రీలత



కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 4): కొడంగల్ మండల వ్యవసాయ శాఖ అధికారిణిగా శ్రీలత మంగళ వారం బాధ్యతలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల సంక్షే మం, పంట ఉత్పాదకత పెంపు, వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రోత్సహించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రైతులు, వ్యవసాయ సహాయక సిబ్బంది సమన్వయంతో మండలంలో వ్యవసాయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# సత్యనారాయణరావు మృతి పట్ల సంతాపం



సత్యనారాయణరావు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొడంగల్, మేజర్‌న్యూస్ (నవంబరు 4): రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తండ్రి సత్యనారాయణరావు మృతి పట్ల కొడంగల్ మున్సిపల్ రెండో వార్డు మాజీ కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్, బీఆర్ఎస్ నాయకులు నరోత్తంరెడ్డి, కృష్ణారెడ్డి, సలీం, శాసం రామకృష్ణ, వీరారెడ్డి తదితరులు సంతాపం తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని కోకాపేటలో ఆయన నివాసంలో హరీశ్‌రావును పరామర్శించారు. సత్యనారాయణరావు చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# చేవెళ్ల రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలను పరామర్శించిన తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి





యాలాల ,మేజర్ న్యూస్ (నవంబర్ 04) :చేవెళ్ల వద్ద చోటుచేసుకున్న భయానక రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పరామర్శించారు.లక్ష్మి నారాయణపూర్ లో అఖిలరెడ్డి అంత్యక్రియలో పాల్గొని కుటుంబాన్ని ఓదార్చారు.పేర్కంపల్లి గ్రామంలో ఎల్లయ్య గౌడ్ కుటుంబంలో ముగ్గురు అక్క చెల్లెలు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు వారి కుటుంబాన్ని ఓదార్చారు.హాజీపూర్ గ్రామంలో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులను ఓదార్చి చిన్నారులకు ఎల్లవేళలా తోడ్పాటు అందిస్తానని ఆయన తెలిపారు.మృతుల కుటుంబాలకు పదివేల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు.వారి ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను కలుసుకుని,వారి బాధను పంచుకున్నారు.ధైర్యం చెప్పి సాంత్వన అందించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ...ఆ కుటుంబాల బాధ చూసి మనసు కలచి వేసిందన్నారు.ప్రాణాలు కోల్పోయిన వారికి ఆత్మశాంతి చేకూరాలని,వారి కుటుంబాలకు దేవుడు ధైర్యం ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు.ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన రహదారి భద్రతా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.రోడ్డు విస్తరణ పనులు వెంటనే మొదలు పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి ,యాలాల సహకార సంఘం వైస్ చైర్మన్ వడ్డే రాములు ,చెన్నారం మాజీ సర్పంచ్ శివకుమార్, రాఘవపూర్ వెంకటయ్య, లాలూ ముదిరాజ్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ విద్యను సద్వినియోగం చేసుకోవాలి

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 4): చదువుపై ఆసక్తి ఉండి ప్రత్యక్ష తరగతులకు హాజరు కాలేని వారు ఓపెన్ స్కూల్ విద్యను సద్వినియోగం చేసుకోవాలని కొడంగల్ మండలంలోని రుద్రారం పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి.సీతాదేవి, కో ఆర్డినేటర్ యం.రవి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నూతనంగా రుద్రారం పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఓపెన్ స్టడీ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చదువుపై ఆసక్తి ఉన్న వారు స్టడీ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అడ్మిషన్ల కోసం సెల్ నెం.9441282166ను సంప్రదించాలని వారు కోరారు.

# బస్ రోడ్డు ప్రమాదం దురదృష్టకరం...

● అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని ప్రయాణం
● మృతుల కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి
● యం.ఆర్.పి.యస్. దోమ మండల ఇన్చార్జి బొంపల్లివెంకటేష్



దోమ, మేజర్ న్యూస్ (నవంబర్ 04) : చేవెళ్ల మండల మీర్జాగూడ వద్ద రోడ్డు సమీపంలో ఆర్టీసీ బస్సు,కంకర టిప్పర్ లారీ ఢీకొని రోడ్డు ప్రమాదంలో 19 మంది ప్రయాణికులు మృతి చెందడం బాధాకరమని యం. ఆర్.పి. యస్ దోమ మండల ఇన్చార్జి బొంపల్లి వెంకటేష్ పేర్కొన్నారు. బస్సు ప్రయాణికుల పైన టిప్పర్‌లో ఉన్న కంకర పడిపోవడం వలన 19 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోవడం దారుణం అన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని,ఈ తరహా ఘటనలు మళ్లీ జరగకుండా ఈ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# చదువుపై విరక్తి చెంది ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య



పూడూర్, మేజర్ న్యూస్,(నవంబర్ 4): చదువుపై విరక్తి చెంది ఓ ఇంటర్ విద్యార్థిని ఇంట్లో ఎవరు లేని సమయంలో చున్నీతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన వికారాబాద్ జిల్లా పూడూర్ మండల పరిధిలోని చిన్న బంద తండ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు మరియు పోలీసులు వివరాల ప్రకారం.. మధవత్ జ్యోతి, రవీల కూతురు స్వాతి టీజీ మోడల్ స్కూల్లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుకుంటుందని తెలిపారు.గత కొంతకాలంగా తనకు చదువుకోవడం ఇష్టం లేదని కుటుంబ సభ్యులకు విన్నవించినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు చదువుకోవాలని తిరిగి స్కూల్ కి పంపించడంతో మంగళవారం ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు.విద్యార్థి ఆత్మహత్యపై కుటుంబ సభ్యులకు ఎవరిపైన ఎలాంటి అనుమానాలు లేవని ఫిర్యాదుల పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు.

# బస్ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు అండగా ఉంటాం...

● వారి కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పైలెట్
● పది వేల చొప్పున ఆర్థిక సహాయం చేసిన రోహిత్ రెడ్డి



**తాండూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 04):** చేవెళ్ల దగ్గర జరిగిన బస్ ప్రమాదంలో మృతి చెందిన వారి వారి కుటుంబ సభ్యులను మంగళవారం నాడు తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పరామర్శించారు. ఈ ఘోర బస్ ప్రమాదంలో మొత్తం 19 మంది మృతి చెందాగా ఇందులో తాండూరు టౌన్‌తో పాటు నియోజక వర్గంకు చెందిన వారు 13మంది ఉన్న విషయం తెలిసిందే టౌన్‌తో పాటు సెగ్మెంట్‌లోని పెర్కం పల్లీ, హాజీపూర్, యాలల, లక్ష్మి నారాయణ పూర్, గ్రామాలకు వెళ్లి వారి వారి కుటుంబాలను పరామర్శించి, పది వేల రూపాయల చొప్పున ఆర్థిక సహా యం అందజేశారు.బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం అని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. పైలెట్ వెంట బిఆర్ఎస్ పార్టీ నేతలు అప్పు, నర్సిములు, ముక్తార్ నాజ్, రవీందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# చేవెళ్ల రోడ్డు ప్రమాదంలో మరణించిన తారాబాయి కుటుంబాన్ని పరామర్శించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్...



### తారాబాయి కుటుంబానికి ప్రభుత్వ పరిహారం 7 లక్షలతో పాటు స్వయంగా తను లక్ష అందజేసిన స్పీకర్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 04):
చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద సోమవారం జరిగిన బస్సు ప్రమాదంలో మరణించిన వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ధన్నారం తాండా (శ్రీరాంనగర్ తాండా) కు చెందిన తారాబాయికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున ప్రకటించిన ఏడు లక్షల రూపాయల నష్టపరిహారంతో పాటుగా తన స్వంతంగా లక్ష రూపాయలను కుటుంబ సభ్యులకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. సోమవారం జరిగిన బస్సు ప్రమాదం దురదృష్టకరం, చనిపోయిన మనిషిని తీసుకురాలేం, కానీ ఆపదలో ఉన్న ఆ కుటుంబానికి అండగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం 7 లక్షల రూపాయల నష్టపరిహారం ప్రకటించిందని మంగళవారం ఆ మొత్తానికి సంబంధించిన చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా నా వంతు సహాయంగా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులుఉన్నారు.





# పత్తి విక్రయించేందుకు వచ్చే రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దు...

**● నాణ్యత పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దు ● రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ● వికారాబాద్‌లో పత్తి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం ● ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన స్పీకర్**






**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 04):**
పత్తి విక్రయించడానికి వచ్చే రైతులను మిల్లుల యాజమాన్యం, సీసీఐ అధికారులు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయొద్దని, అకాల వర్షం కారణంగా, ప్రస్తుత తేమ 8శాతం నుండి 14 శాతం వరకు ఉండే విధంగా సిసిఐ వారు వెసులుబాటు కల్పించాలని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.మంగళవారం అయ్యప్ప కాటన్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రం మరియు మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భారీ వర్షాల నేపథ్యంలో రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని నాణ్యత పేరిట తిరస్కరించకుండా కొనుగోలు చేయాలని ఆదేశించారు. పత్తి రైతులకు ఇబ్బంది కల్పించకుండా కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు కలగకుండా, తేమ శాతం వంటి కారణాలతో వారి పత్తిని కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురి కాకుండా తగువిధంగా చర్యలు తీసుకోవాలని జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాన్ని, మార్కెటింగ్, వ్యవసాయ శాఖ, సిసిఐ అధికారులకు తెలిపారు.
2025-26 సంవత్సరానికి పత్తి కనీస మద్దతు ధర రూ.8,110/-గా నిర్ణయించడము జరిగినదని,జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,46,131 ఎకరాలలో పత్తి సాగు చేయడం జరిగిందని, సుమారు 2,46,725 మెట్రిక్ టన్నుల పత్తి దిగుబడి అంచనా వేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 50 వేల మంది రైతులు పత్తిని సాగు చేస్తున్నారని, వికారాబాద్ జిల్లాలో మొత్తం (14) పత్తి మిల్లుల ద్వారా మొత్తం (14) సిఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. తేమ శాతము 8% నుండి 12%గా ఉంటే మద్దతు ధర రూ.8,110/- నుండి 7,785/- వరకు లభించనున్నట్లు తెలిపారు.కేంద్ర ప్రభుత్వము స్లాట్ బుకింగ్ విదానము (KAPAAS KISAAN APP) ద్వారా పత్తి కొనుగోలు చేయుటకు నిర్ణయించడం జరిగిందని,దీని ప్రకారము రాష్ట్ర ప్రభుత్వము, అన్ని జిల్లాల యందు రైతులకు అవగాహన కొరకై ఎఇఓలు మరియు వ్యవసాయ అధికారుల ద్వారా అవగాహన సదస్సులు నిర్వహించాలని, అన్ని గ్రామాల యందు కరపత్రాల ద్వారా మరియు మీడియా ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ స్లాట్ బుకింగ్ విదానములో ప్రస్తుతము ఎకరాకు 11 క్వింటాల్ల పత్తిని విక్రయించే వెసులుబాటు ఉండేది కానీ కేంద్రప్రభుత్వము తేది. 06.11.2025 నుండి ఎకరాకు 7 క్వింటాల్ల పత్తిని మాత్రమే విక్రయించడానికి నిర్ణయం తీసుకున్నదని తెలిపారు. ప్రస్తుతము ఇప్పటివరకు 566 రైతుల నుండి 1055.88 మెట్రిక్ టన్నులు పత్తిని కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు.
అనంతరం ఆయన వికారాబాద్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 34 వార్డులకు సంబంధించి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సిఎం రిలీఫ్ ఫండ్‌కు సంబంధించి చెక్కుల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగా నాయక్, ఆర్‌డిఓ వాసు చంద్ర,మార్కెటింగ్ అధికారి సారంగపాణి, వ్యవసాయ అధికారి రాజారత్నం, తహసిల్దారు లక్ష్మి నారాయణ, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, మిల్లు యజమాని వెంకటేశ్వర్ రెడ్డి, ప్రజాప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు నుండి హైదరాబాద్ రోడ్డు దుస్థితిపై తాండూరులో నిరసన...

**● విలియమున్ చౌరస్తాలో నిరసనకు దిగిన, నేతలు, యువత**
**● పార్టీలకు అతీతంగా తరలి వచ్చిన శ్రేణులు**




హైదరాబాద్ రోడ్ దుస్థితిపై నిరసన చేసిన దృశ్యం.

**తాండూరు, మేజర్ న్యూస్(నవంబర్ 04):**
తాండూరు నుండి హైదరాబాద్ వెళ్లే ప్రధాన రోడ్డు అస్త వ్యస్తంగా తయారైంది అని, దింతో రాకపోకలకు ఎన్నో ఇబ్బందులు వస్తున్నాయి అని మంగళవారం నాడు తాండూరు పట్టణ సమీపంలోని విలియమున్ చౌరస్తా దగ్గర పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. తాండూరు డెవలప్మెంట్ ఫోరమ్ ఆధ్వర్యంలో ఈ నిరసన జరిగింది పార్టీలకు అతీతంగా ఆయా పార్టీల శ్రేణులు, యువత పెద్ద సంఖ్యలో తరలి వచ్చి బైటయించారు. హైదరాబాద్ రోడ్ మార్గం దుస్థితి కారణంగా చేవెళ్ల దగ్గర జరిగిన బస్ ప్రమాదంలో మొత్తం 19మంది మృతి చెందాగా తాండూరుకు చెందిన వారే 13మంది ఉన్నారు అని వారు గుర్తు చేశారు.తాండూరు హైదరాబాద్ రోడ్ ఘోరంగా మారిన పాలకులు పట్టించుకోవడం లేదు అని పలువురు మండి పడ్డారు. ఇక్కడ కొనసాగిన నిరసన కార్యక్రమం దగ్గరకు తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వచ్చి మద్దతూ తెలిపారు. అక్కడ ఉన్న కొందరు యువ కులు రోహిత్ రెడ్డిపై ఎగబడ్డారు. ఐదేళ్లు ఎమ్మెల్యేగా ఉండి హైదరాబాద్ రోడ్డును బాగుచెయ్యలేరు అని నిలదీశారు. ఇప్పటి ఎమ్మెల్యేను కూడా ఇక్కడికి రప్పించాలి అని నినాదాలు చేశారు.పోలీస్‌లు రంగ ప్రవేశం చేసి ఎలాంటి గొడవలు జరుగకుండా చర్యలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నేతలు, యువత పాల్గొన్నారు.

# ప్రేమ విఫలం... యువకుడు ఆత్మహత్య...



**పూడూర్,మేజర్ న్యూస్ (నవంబర్ 04):**
ప్రేమించిన అమ్మాయి అమ్మాయి మాట్లాడటం లేదని మనస్థాపం చెంది క్రిమిసంహారక ముందు సేవించి యువకుడు మృతి చెందిన సంఘటన వికారాబాద్ జిల్లా పూడూర్ మండలం చెన్గోముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.స్థానికులు మరియు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం తమ్మారెడ్డి గూడ గ్రామానికి చెందిన సంజీవ్ గత కొంతకాలంగా అదే గ్రామానికి చెందిన అమ్మాయిని ప్రేమిస్తున్నాడని తెలిపారు. ప్రేమికుల మధ్య ఏం జరిగిందో కానీ అమ్మాయి సంజీవను మాట్లాడకుండా దూరంగా పెట్టినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ప్రేమించిన అమ్మాయి తనను దూరంగా పెడుతుందని మాట్లాడటం లేదని మనస్థాపం చెంది సోమవారం సాయంత్రం 6 గంటల సమయంలో పూడూర్ గేట్ సమీపంలో క్రిమిసంహారక మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు.తండ్రి జంగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# బస్సు - లారీ ఢీ...

**● బస్సు డ్రైవర్‌కు గాయాలు.. ● లారీ డ్రైవర్ పరార్..**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 04):వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కరన్ కోట్ గ్రామ శివారు తెలంగాణ -కర్ణాటక సరిహద్దు సాగర్ సిమెంట్ కర్మాగారం సమీపంలో ఎదురెదురుగా వస్తున్న కర్ణాటక రాష్ట్రానికి చెందిన బస్సు- లారీ మంగళవారం ఢీకొన్నాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... కర్ణాటక రాష్ట్రం కలబురిగి నుండి తాండూరు మీదుగా హైదరాబాద్ వెళ్లేందుకు బస్సు దాదాపు 30 మంది ప్రయాణికులతో బయలుదేరింది. సాగర్ సిమెంట్ కర్మాగారం వరకు వద్ద లారీ వేగంగా వచ్చి ఢీకొంది. దీంతో బస్సు డ్రైవర్‌కు గాయాలయ్యాయి. స్థానికులు అతడికి చికిత్సఅందించారు. ఈ ప్రమాదంలో ప్రయాణికులకు ఎటువంటి గాయాలు కాలేదు. లారీ డ్రైవర్ పరారీలో ఉన్నాడు.

## రోడ్లపై చెత్త వేస్తే జరిమానా తప్పదు: మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్

జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 04):జల్ పల్లి పురపాలక ప్రాంత ప్రజలు రోడ్లపై, ప్రజల నివాస ప్రాంతాలలో ఎక్కడంటే అక్కడ చెత్త వేస్తే జరిమానా తప్పదని మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్ హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం జల్ పల్లి మున్సిపల్ పరిధి జల్ పల్లి గ్రామం, బాబా కాంటా సమీపంలో ఓ వ్యక్తి బొలెరో వాహనం (టీఎస్07వి0122) లో వచ్చి చెత్తను పారవేస్తుండగా, మున్సిపల్ అధికారులు గమనించారు. వెంటనే అధికారులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి, బొలెరో వాహనం దీపక్ అనే వ్యక్తిదని గుర్తించారు. సంబంధిత వ్యక్తిపై పర్యావరణ చట్టం మున్సిపల్ శుభ్రత నియమావలి ప్రకారం 20 వేల జరిమానాను విధించి, ఇలాంటి చర్యలు మరల చేయరాదని అతన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్ మాట్లాడుతూ. జల్ పల్లి పురపాలక పరిధిలో బహిరంగ ప్రదేశాలలో, ప్రజలు నివాసముండే ప్రాంతాలలో చెత్తను వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజా ప్రదేశాలలో చెత్త వేయడం నేరమని, ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే జరిమానా తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మొయినుద్దీన్, ఎన్విరాన్మెంటల్ అధికారి ఎం శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## మీర్జాగూడ దుర్ఘటన పునరావృతం కాకముందే సన్ సిటీ బీజాపూర్ జాతీయ రహదారి పై ఉన్న గుంతలను పూడ్చండి

★ప్రమాదాలు జరిగితే తప్ప స్పందించరా! ★టిప్పు ఖాన్ వంతెన నుండి అప్ప జంక్షన్ వరకు గుంతలను పూడ్చండి అని ఫిర్యాదులు చేసిన పట్టించుకోని ఆర్ అండ్ బి శాఖ







గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 04) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని టిప్పు ఖాన్ వంతెన నుండి అప్ప జంక్షన్ వరకు బీజాపూర్ జాతీయ రహదారి గుంతల మయంగా మారింది. బీజాపూర్ జాతీయ రహదారిపై అడుగులోతు గుంతలు ఏర్పడి ప్రతినిత్యం ఏదో ఒకచోట ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నప్పటికీ రోడ్ల భవనాల శాఖ అధికారులు పట్టించుకోకపోవడం దురదృష్టకరమని స్థానికులు అంటున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అప్ప జంక్షన్ నుండి టిప్పు ఖాన్ వంతెన వరకు ద్విచక్ర వాహనదారులు గుంతల కారణంగా అదుపుతప్పి ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. మూడు కిలోమీటర్ల వరకు ఉన్న రోడ్డు మార్గం లో పదులకొద్దీ గుంతలు ఏర్పడ్డాయి. వాటిని పూడ్చి రోడ్డుకి మరమ్మత్తులు చేయాలని రోడ్లు భవనాల శాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తే. తమ వద్ద నిధులు లేవని చెబుతుండడం దిగ్భ్రాంతి గురి చేసిందని స్థానికులు ఆవేదన చెందారు. చిన్న గుంత కారణంగా మీర్జా గూడ లో 19 మంది ప్రాణాలను పొట్టన పెట్టుకున్న టిప్పర్ వాహనం. అదే సన్ సిటీ బీజాపూర్ జాతీయ రహదారి పైన పదులకొద్దీ గుంతలు కారణంగా ఎంతమంది ప్రాణాలను బలి తీసుకుంటారని ప్రశ్నిస్తున్నారు?. ఈ గుంతల కారణంగా ప్రతినిత్యం ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మిర్జాపూర్ ఘటన పునరావృతం కాకుండా అధికారులు ఇప్పటికైనా నిద్రమత్తును వీడి సన్ సిటీ బీజాపూర్ జాతీయ రహదారి పై ఉన్న గుంతలను పూడ్చాలని కోరుతున్నారు.

## బాలాపూర్‌లో హిందువులపై దాడి... బీజేపీ తీవ్ర ఆగ్రహం

- "దుండగుల దాడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్" - "డ్రగ్స్, గంజాయి విక్రయాలపై పోలీస్ కఠిన నిఘా ఏర్పాటు చేయాలని బీజేపీ విజ్ఞప్తి"



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 04):
మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పదవ డివిజన్ జె ఎన్ ఎన్ యూ ఆర్ ఎం కాలనీలో జరిగిన దారుణ సంఘటన హిందూ సమాజంలో తీవ్ర ఆందోళనకు కారణమైందినీ బిజెపి నేతలు అన్నారు. శివ అనే వ్యక్తి ఇంటిపై ఒక వర్గానికి చెందిన 30 నుండి 40 మంది దుండగులు మారణాయుధాలతో దాడి చేయడం ఆ కాలనీలో కలకలం రేపింది. ఈ దాడి వెనుక కాంగ్రెస్ పార్టీకి చెందిన పెద్ద నాయకుడి అనుచరులే ఉన్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దాడి అనంతరం అదే వ్యక్తులు బాధిత కుటుంబంపై ఒత్తిడి తీసుకువచ్చి కాంప్రమైజ్ చేయమని బెదిరించడం అత్యంత నిందనీయమని భారతీయ జనతా పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్లగూడం రామకృష్ణ రెడ్డి తో పాటు పలువురు నాయకులు ఖండించారు. ఈ నేపథ్యంలో బీజేపీ నాయకులు మాట్లాడుతూ..ఇలాంటి ఘటనలు పునరావృతమైతే చూస్తూ ఊరుకోదు, హిందువులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి, కఠిన చర్యలు తీసుకోవాలి అని పోలీసు అధికారులను కోరారు.
అలాగే, కాలనీలో డ్రగ్స్, గంజాయి విక్రయాలు విచ్చలవిడిగా సాగుతున్నాయనే ఫిర్యాదులను గమనించి, అక్కడ తక్షణమే పోలీస్ సిబ్బంది కఠిన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని బీజేపీ డిమాండ్ చేసింది.
పార్టీ నాయకులు స్పష్టం చేస్తూ,హిందువులపై దాడులు కొనసాగితే, బీజేపీ తీవ్రంగా ప్రతిఘటిస్తుంది అని అన్నారు. చట్టపరమైన, ప్రజా ఉద్యమాల ద్వారా దోషులకు తగిన శిక్ష వచ్చే వరకు పోరాటం కొనసాగుతుంది అని పలువురు బిజెపి నాయకులు హెచ్చరించారు.ఋ

## సీఐటీయూ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

**సిఐటియు మండల కన్వీనర్ బుడ్డీరపు శ్రీనివాస్**




కందుకూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 04): సిఐటియు జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని మండల కన్వీనర్ బుడ్డీరపు శ్రీనివాస్ కోరారు. ఈనెల 10 11న రాజేంద్రనగర్ లో నిర్వహించే జిల్లా మహాసభల గోడపత్రికను మంగళవారం ఆశా కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోర్ట్ ల మూలంగా కార్మికులకు త్రీవ నష్టం కలుగుతుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశ వర్కర్లను వెట్టిచాకిరి చేయించుకుంటూ కనీస వేతనం ఇవ్వడం లేదని ఆయన పేర్కొన్నారు. కేంద్రం బడ్జెట్లో 6 శాతం బడ్జెట్ కేటాయించాలని ఎన్ హెచ్ఎం శాశ్వత ఆరోగ్య కార్యక్రమంగా మార్చాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ధరలకు అనుకూలంగా కనీస వేతనం 18 వేల ళ్ వేతం నిర్ణయించాలని, ఏఎన్ఎం, జిఎన్ఎమ్, ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశలకు ప్రమోషన్ సౌకర్యం , ఈఎస్ఐ, పిఎఫ్, పెన్షన్ సహా అన్ని సామాజిక బాధ్యత ప్రయోజనాలను నెలకు పది వేలు తగ్గకుండా ఇవ్వాలని పెన్షన్ ఇచ్చేవరకు రిటైర్మెంట్ చేయకూడదని అన్నారు. ఆస్పత్రిలో ఆశాలకు రెస్టు రూమ్ ఏర్పాటు చేయాలని, పని భారం తగ్గించి ఆన్లైన్ పనులు చెప్పకుండా చూడాలన్నారు. గ్రామాలలో కరోనా టైంలో ప్రాణాలకు తెగించి కరోనా వచ్చిన వాళ్లను కాపాడారని ఏఎన్ఎం చేసే పనులు, డాక్టర్లు చేసే ఆన్లైన్ పనులు ఆశలతో చేయించడం విడ్డూరంగా ఉందన్నారు .పల్స్ పోలియో డబ్బులు ఆశలకు తొందరగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా మహాసభకు ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్స్,ఆయాలు, మధ్యాహ్న భోజన కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు, వివిధ కంపెనీలో పనిచేస్తున్న కార్మికులు తరలివచ్చి మహాసభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటి మండల నాయకులు రాయి కంటి శేఖర్ . ఆశ యూనియన్ నాయకులు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కామారెడ్డి డిక్లరేషన్‌కి కట్టుబడి ఉండాలి

**జిల్లా జేఏసీ నాయకులు అమరేందర్**



కందుకూరు, మేజర్ న్యూస్ (నవంబరు 04): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో తన మేనిఫెస్టోలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని కామారెడ్డిలో డిక్లరేషన్ చేసిందని దానికి కట్టుబడి ఉండాలని జిల్లా జేఏసీ నాయకులు జి. అమరేందర్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవి, బీసీ కమిషన్ చైర్మన్ హైకోర్టు చీఫ్ జస్టిస్ ఈశ్వరయ్య, రాష్ట్ర బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆదేశాల మేరకు బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం మండల తహసిల్దార్ గోపాల్ కు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వాగ్దానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో పోరాడి బీసీ రిజర్వేషన్ చట్టబద్ధతను 9వ షెడ్యూల్లో ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని వారు అన్నారు. లేనిచో రాష్ట్రంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ మహిపాల్, రాజు, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో
## బిజెపి గెలుపు తథ్యం: అన్నపురెడ్డి భీమ్ అర్జున్ రెడ్డి



గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 04)జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిజెపి గెలుపు తథ్యమని బిజెపి రాష్ట్ర కన్వీనర్ అన్నపురెడ్డి భీమ్ అర్జున్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఇంటింటికి తిరిగి బిజెపి అభ్యర్థికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధికి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బిజెపి అభ్యర్థికి మద్దతు తెలుపుతున్నారన్నారు.

## పంచాయతీకి ప్రింటర్ అందజేత




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 4)ః గ్రామపంచాయతీ సేవలు ప్రజలందరూ వినియోగించుకోవాలని హజరత్ మక్దూమ్ బియాబానీ దర్గా నిర్వాహకులు మహమ్మద్ హైమాదుల్లా అన్నారు. మండల పరిధిలోని ఆలూర్ గ్రామపంచాయతీకి ఆయన ప్రింటర్ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామపంచాయతీకి వివిధ పనుల అవసరాల కోసం ప్రింటర్ అందజేయడం జరిగిందన్నారు. హజరత్ మక్దూమ్ బియాబానీ దర్గా పేరుతో మరిన్ని సేవ కార్యక్రమాలు చేస్తానని తెలిపారు. పంచాయతీ సేవలను ప్రజలందరూ వినియోగించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కసిరె వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, కారోబార్ నరేష్, గ్రామస్తులు రాజేష్ తదితరులు ఉన్నారు.

## సెక్యులరిజాన్ని పరిరక్షించేది కాంగ్రెస్ పార్టీనే

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: దేశంలో సెక్యులరిజం విలువలను కాపాడేది కాంగ్రెస్ పార్టీనే అని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. "ఢిల్లీ నుంచి గల్లీ వరకు నిజమైన సెక్యులర్ పార్టీ కాంగ్రెస్ మాత్రమే. బీజేపీని దేశవ్యాప్తంగా ఎదుర్కొనే శక్తి ఒక్క కాంగ్రెస్‌కే ఉంది," అని ఆయన స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా యూసుఫ్‌గూడలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ పక్షాన మైనారిటీ సమావేశంలో ప్రసంగించిన ఉత్తమ్ కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ వంటి ప్రాంతీయ పార్టీలు సెక్యులర్ ఓటును విభజిస్తూ బీజేపీకి పరోక్ష మద్దతు ఇస్తున్నాయని విమర్శించారు. "బీఆర్ఎస్ ప్రభుత్వం మైనారిటీల సంస్థలను, హక్కులను రక్షించడంలో విఫలమైంది. మైనారిటీల సబలీకరణ కోసం నిరంతరం కృషి చేసేది కాంగ్రెస్ మాత్రమే," అని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో సుమారు 80 శాతం మైనారిటీ కాలేజీలు మూసివేయబడ్డాయని, మైనారిటీ విద్యార్థులకు ఉన్న అనేక పథకాలు నిలిచిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రూ. 4,000 కోట్లతో మైనారిటీ డిక్లరేషన్, సబ్‌ప్లాన్‌ను ప్రారంభించి, విద్యా రంగంలో 2,200 అదనపు ఇంజినీరింగ్ సీట్లు కేటాయించిందని తెలిపారు. "విద్యే సబలీకరణకు పునాది. మేము వెల్ఫేర్‌ను అవకాశంతో కలిపాము," అని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# కొల్కులపల్లిలో అయ్యప్పదేవాలయ నిర్మాణాన్ని పూర్తిచేస్తాం

- రెండేళ్ళక్రితం ప్రారంభించి అనివార్య కారణాలతో ఆగిపోయిన కొల్కులపల్లి అయ్యప్ప దేవాలయం
- ఆలయ నిర్మాణ పూర్తికి ముందుకొచ్చిన కొల్కులపల్లి మాజీ సర్పంచ్,ఏఎంసి మాజీ చైర్మన్ బికెఆర్ దంపతులు
- దేవాలయ నిర్మాణానికి తమవంతుగా రూ. 200116/ల విరాళాన్ని ప్రకటించి తొలిరోజు రూ. 50,116/లు అందజేత





మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 04): గ్రామంలో శాంతి, సౌభాగ్యాలను కాంక్షించి ఆధ్యాత్మికత, భక్తిభావాల పెంపుకు శాయశక్తులా కృషిచేస్తున్నట్లు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, కొల్కులపల్లి మాజీ సర్పంచ్ భట్టు అనురాధకిషన్‌రెడ్డిలు తెలిపారు. గ్రామస్థులు, దాతల సహకారంతో గ్రామంలో ఇప్పటికే పలు దేవాలయాలను పునఃనిర్మించుకోవడం జరిగిందని, అయ్యప్ప, హనుమాన్, శివమాలధారణ భక్తుల కోరికమేరకు దాత దివంగత మురుకుంట్ల సుబ్బయ్యశర్మ విరాళంగా ఇచ్చిన స్థలంలో గత రెండేళ్ళ కిందట అయ్యప్ప దేవాలయ నిర్మాణాన్ని ప్రారంభించినప్పటికి అనివార్య కారణాల వల్ల నిర్మాణ పనులు నిలిచిపోయినట్లు వారు వివరించారు. ఈమేరకు మంగళవారం గ్రామానికి చెందిన అయ్యప్ప, హనుమాన్, శివమాలధారణ భక్తులతో కలిసి ఏఎంసి మాజీ చైర్మన్, మాజీ సర్పంచ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్పదేవాలయ నిర్మాణ పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ పనులకు 2లక్షల 116 రూపాయల విరాళాన్ని ప్రకటించి ముందస్తుగా 50వేల 116 రూపాయల నగదును అయ్యప్పమాలధారణ గురుస్వామి మట్టయాదయ్యకు మాజీ సర్పంచ్ అనురాధరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా బికెఆర్ మాట్లాడుతూ మిగతా ఆలయాల నిర్మాణం మాదిరిగానే అయ్యప్ప దేవాలయ నిర్మాణాన్ని ఎన్ని అవాంతరాలు ఎదురైనా పూర్తిచేస్తామని తెలిపారు. ఆలయ నిర్మాణానికి దాతలెవరైనా ముందుకువస్తే వారి సహకారం తీసుకోవడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారణ, భక్తులు, గురుస్వాములు మట్ట యాదయ్య, వడ్డేపల్లి యాదయ్య, సురిగి శేఖర్, ఏదుల బాలయ్య, పుప్పాల గిరి, గడిగ మహేష్, వడ్డేపల్లి శివ, వడ్డేపల్లి చందు, మట్ట శ్రీధర్, ఎదుల శివ, ఉడుతల మహేష్ , పిట్టల శివ, రెడ్డమోని జగన్, భాను, శివమాలధారణ భక్తులు చేపూరి కనకా చారి, అలువాల మల్లయ్య, మొగుతాల పాపయ్య, సిరగొని నర్సింహ, బొడ్డు శ్రీను, సురిగి శివ, గ్రామ మాజీ కోఆప్షన్ సభ్యులు మారంపల్లి సోమయ్య, నాయకులు జెనిగెల దుర్గాప్రసాద్‌యాదవ్, బట్టు రామకృష్ణరెడ్డి, బై యాదయ్య, పడాలా క్రిష్ణయ్య, పుల్లెల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు నేలకొరిగిన వరిపంట – ఆందోళనలో అన్నదాతలు

- మాడ్గుల మండలంలో వర్షాలకు ఎకరాల్లో వరిపంట నేలకొరిగి మొలకెత్తుతున్న గింజలు
- ఎకరాకు 30వేల రూపాయల పెట్టుబడులతో తీరా పంట చేతికొచ్చే సమయానా అన్నదాతలకు వర్షం రూపంలో ఆపద



మాడ్గులలో వర్షాలకు దెబ్బతిన్న వరిపంటతో రైతు ఎమ్మె పర్వతాలు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 04): మాడ్గుల మండలంలో ఆరుగాలం కష్టపడి వరిపంట సాగుచేసిన అన్నదాతల కుటుంబాలను అకాల వర్షాలు ఆందోళనకు గురిచేశాయి. గింజ ఎంపిక మొదలు, నారుపోసి, నీరుపెట్టడంతో పాటు గతంలో ఎన్నడూలేని విధంగా ఈ యేడాది ఒక బస్తా యూరియా కొరకు సింగిల్‌విండో, డీలర్‌షాపుల చుట్టూ తిరిగి అనేక వ్యయప్రయాసలకోర్చి ఎకరాకు సుమారు 30వేల రూపాయల పెట్టుబడులతో కంటికి రెప్పలా కాపాడుకున్న వరిపంట తీరా చేతికొచ్చే దశలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా నేలకొరిగి అపార నష్టం వాటిల్లింది. దీంతో తమ కళ్ళముందే నేలకొరిగి, నీటమునిగి గింజరాలడమే కాకుండ మొలకెత్తుతున్న పంటను చూసి అన్నదాతల కుటుంబాలు కంటతడి పెడుతున్నాయి. ఈ క్రమంలో మాడ్గుల మండలం ఆర్కపల్లికి చెందిన సిరుసవాడ సతీష్‌ప్రజాపతి, సిరుసవాడ చంద్రశేఖర్‌ప్రజాపతిలకు చెందిన 4 ఎకరాల వరిపంట నేలకొరిగి తీవ్ర నష్టం వాటిల్లగా మండల కేంద్రానికి చెందిన ఎమ్మె పర్వతాలు తన 2 ఎకరాల్లో సాగుచేసిన వరిపంట పూర్తిగా నేలకొరిగి గింజ మొలకెత్తుతుండడంతో పాటు కనీసం పశుగ్రాసానికి సైతం పనికిరాని విధంగా మారినట్లు బాధిత రైతు వాపోయాడు. రెండు ఎకరాల్లో వరిపంట సాగుచేయడానికి సుమారు 60వేల రూపాయల



ఆర్కపల్లిలో వర్షాలకు నీటమునిగిన వరిపంటను కలతచెందుతున్న రైతు



అన్నదాతలను ఆందోళనకు గురిచేసిన అకాల వర్షాలు

పెట్టుబడులు పెట్టానని, తనకుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు. కాగా గ్రామాలలో వ్యవసాయాధికారులు పర్యటించి మండల వ్యాప్తంగా ఎన్ని ఎకరాల్లో పత్తి, వరిపంట, కూరగాయల తోటలు వర్షాలకు దెబ్బతిన్న వివరాలను ప్రభుత్వానికి నివేదించారా లేదా అన్నది తెలియాల్సివుంది. ఏది ఏమైనా ఆరుగాలం కష్టపడి సాగుచేసిన పంటలు తీరా చేతికొచ్చే సమయంలో వర్షాల రూపంలో అన్నదాతలకు ఆపద తెచ్చిపెట్టడం తీవ్ర విచారకరమని స్థానికులు పేర్కొంటున్నారు.

## ఎంపి డికె అరుణ సహకారంతో.. నర్సప్పగూడలో హైమాస్ట్ లైట్లు ప్రారంభించిన బిజెపి నేతలు



నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 04): నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డి.కె అరుణ సహకారంతో మంజూరైన 2లక్షల 50వేల రూపాయల నిధులతో ఏర్పాటుచేసిన రెండు హైమాస్ట్ లైట్ల ప్రారంభ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి షాద్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ అందె బాబయ్య, బిజెపి జిల్లా ప్రధా కార్యదర్శి దేపల్లి అశోక్‌గౌడ్‌లు ముఖ్య అతిధులుగా హాజరై స్థానిక నాయకులతో కలిసి హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన 11యేండ్ల నరేంద్రమోది ప్రభుత్వ పాలనలో దేశంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినట్లు తెలిపారు. గతంలో 11వ స్థానంలో న్న భారత ఆర్థిక వ్యవస్థను 4వ స్థానంలోకి తెచ్చిన ఘనత ప్రధాని నరేంద్రమోది నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానిదే అన్నారు. గ్రామాల్లో వసతుల కలపన, సమస్యల పరిష్కారానికి ప్రత్యేకచొరవ చూపుతున్న పార్లమెంట్ సభ్యురాలు డి.కె అరుణకు ప్రజలందరి తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఎంపి డి.కె అరుణ సహకారంతో 2లక్షల 50వేల రూపాయలతో హైమాస్ట్ లైట్లు ఏర్పాటుచేసుకోవడం ఆనందకరమని అందెబాబయ్య, దేపల్లి అశోక్‌గౌడ్‌లు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు వడ్ల అరవింద్‌చారి, గిరిజనమోర్చా నాయకులు వినోద్‌నాయక్, బిజెపి, బిజెపి మోర్చాల నాయకులు లక్ష్మణ్, ఎంకిరాల నర్సింహ్మాగౌడ్, ఆవుల అశోక్, ప్రభాకర్‌చారి, మల్లేష్‌యాదవ్, , మల్లేష్, నక్కల అశోక్, బి. వెంకటేష్, బుగ్గ యాదయ్య, రాజు, యాదగిరి, ఆవుల ఆంజనేయులు, ఎం. ప్రవీణ్, రఘు, కిష్టయ్య, అర్జునయ్య పాల్గొన్నారు.



## ప్రెసిడెంట్ అప్రెషియేషన్ అవార్డును అందుకున్న ఐఎంఏ హైదరాబాద్ ఏయిర్‌పోర్ట్ బ్రాంచ్ అధ్యక్షులు ప్రొ. డా. ఎన్.రవికుమార్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర హైదరాబాద్ ఏయిర్‌పోర్ట్ బ్రాంచ్‌కు గత ఏడాది అధ్యక్షులు డా. కె. బాల్‌రాజ్‌ను ముఖ్య అతిధిచేత ఘనంగా సత్కరించి,ప్రెసిడెంట్ అప్రెషియేషన్ అవార్డును అందజేశారు. అదేవిధంగా ఇదే బ్రాంచ్‌కు గౌరవ కార్యదర్శిగా,ప్రస్తుత హైదరాబాద్ ఏయిర్‌పోర్ట్ బ్రాంచ్‌కు నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఏన్నికైన పిడియాట్రిక్ విభాగం ప్రొ. డా. ఎన్. రవికుమార్‌కు అప్పగించిన విధులను ఎంతో సమర్థవంతంగా నిర్వహించినందుకుగాను, ఐ.ఎం.ఏ.తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని వి–కన్వేన్షన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏమ్మెల్యే డా. సత్యనారాయణ చేతులమీదుగా డా. ఎన్. రవికుమార్ ప్రెసిడెంట్ అప్రెషియేషన్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఏమ్మెల్యే డా. సత్యనారాయణ ప్రత్యేకంగా డా. ఎన్.రవికుమార్‌ను శాలువాకప్పి ఘనంగా సత్కరించి, ప్రత్యేక అవార్డు మెమొంటోను అందజేసి అభినందించారు. అనంతరం డా. ఎన్.రవికుమార్ మాట్లాడుతూ గత ఏడాది ఐ.ఎం.ఏ.హైదరాబాద్ ఏయిర్‌పోర్ట్ బ్రాంచ్‌కు గౌరవ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న సమయంలో,కమిటీ ప్రతినిధులు తనకు అప్పగించిన విధులను ఎంతో శ్రద్ధ,ఏకాగ్రతతో నిర్వహించినందుకుగాను తనకు రాష్ట్ర కమిటీవారు ప్రత్యేకంగా " ప్రెసిడెంట్ అప్రెషియేషన్" అవార్డుతో ఘనంగా సత్కరించినందుకు తనకు ఎంతో ఆనందంగా ఉందని,అందుకు తాను ప్రత్యేకంగా ఐ.ఎం.ఏ. రాష్ట్ర కమిటీకి,ఏమ్మెల్యే డా. సత్యనారాయణగార్కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు.

# జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి : ప్రథమ శ్రేణి న్యాయమూర్తి కాటం స్వరూప



ఆమనగల్లు మేజర్ న్యూస్ (నవంబర్ 04) : ఈ నెల 15న ఆమనగల్లు కోర్టులో జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆమనగల్లు కోర్టు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి కాటం స్వరూప కోరారు. మంగళవారం మెగా లోక్ అదాలత్ విజయవంతం అయ్యేలా తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ అధికారులతో పట్టణంలోని కోర్ట్ భవనం లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని కక్షి దారులతోపాటు, వాది ప్రతివాదులు తమ కేసులను రాజీ పడేలా చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో ఏపీపీ బీ కార్తీక్, ఆమనగల్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. జానకిరామ్ రెడ్డి, కడ్తాల్ ఇన్స్పెక్టర్ గంగాధర్, ఎక్సైజ్ సీఐ బద్య నాథ్ చౌహాన్, ఆమనగల్లు ఎస్సై వెంకటేష్, తలకొండపల్లి ఎస్సై ఏ శ్రీకాంత్, మాడుగుల ఎస్సై రాఘవేందర్ కోర్టు సిబ్బంది కోర్ట్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలి : సీపీఎం, ఎస్ఎఫ్ఐ




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 4): హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి పనులను వెంటనే ప్రారంభించాలని సీపీఎం, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్ మాట్లాడుతూ.... అప్పా జంక్షన్- మన్నెగూడ వరకు రోడ్డు విస్తరణ పనులు వెంటనే ప్రారంభించి యుద్ధ ప్రాతిపదికనపూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఘోర రోడ్డు ప్రమాదం అందరి హృదయాలను కలిచి వేసిందన్నారు. బీజాపూర్ జాతీయ రహదారిపై పడిన గుంతలను వెంటనే పూడ్చాలన్నారు. ప్రభుత్వం ఎన్జీటీలో స్టే తొలగిపోయిందని ప్రకటించిందని వెంటనే రోడ్డు పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు అనాథలయ్యారని, ఆ పిల్లల సంరక్షణను ప్రభుత్వమే తీసుకోవాలన్నారు. మృతి చెందిన కుటుంబాలకు రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా, గాయపడిన వారికి రూ.10లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రోడ్డు విస్తరణ చేపట్టకుంటే మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. ఈకార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్, డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్‌కుమార్, అధ్యక్షులు శ్రీనివాస్, సీఐటీయూ ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి నవాజ్, కోశాధికారి శ్రీశైలం, ఉపాధ్యక్షులు వెంకట్‌రాములు, రాజు, రమేష్ తదితరులు ఉన్నారు.

## దోబీ ఘాట్ నీటి సమస్య పరిష్కారానికి చర్యలు..కమిషనర్ హామీ



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 04): బడంగ్‌పేట్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్, సంబంధిత అధికారులు మంగళవారం దోబీ ఘాట్‌ను సందర్శించి, అక్కడి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు.సంఘ సభ్యులు వివరించిన చెరువు నీటి మురికి ప్రవాహం సమస్యపై స్పందించిన కమిషనర్ సరస్వతి, తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమస్యను త్వరగా పరిష్కరించేలా తగిన చర్యలు చేపడతామని ఆమె తెలిపారు.ఇందుకు సంఘ సభ్యులు కమిషనర్ కి ఇతర అధికారులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. కమిషనర్ పర్యటనతో కార్మికులు, స్థానిక ప్రజల్లో ఆనందం వ్యక్తమైందనీ పలువురు కొనియాడారు.

## చేవెళ్ల ఘటనను.. సుమోటోగా తీసుకున్న రాష్ట్ర మానవహక్కుల కమిషన్

రంగారెడ్డి/చేవెళ్ల మేజర్ న్యూస్ (నవంబర్ 04) : చేవెళ్ల మండలం మీర్జాగూడ గేటు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర మానవహక్కుల కమిషన్ స్పందించింది. ఈ ఘటనను సుమోటోగా తీసుకున్న కమిషన్ డిసెంబర్ 15లోపు నివేదిక సమర్పించాలని ఆదేశించింది. ఈ మేరకు రవాణాశాఖ, హోంశాఖ, భూగర్భగనుల శాఖల ముఖ్య కార్యదర్శులకు నోటీసులు ఇచ్చింది. జాతీయ రహదారుల ప్రాంతీయ అధికారి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఆర్టీసీ ఎండీలను నివేదిక పంపాలని ఆదేశించింది.

# సి ఐ టి యు రంగారెడ్డి జిల్లా 4వ మహాసభలకు కార్మికులందరూ రండి.. పిలుపు

బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 04):రంగారెడ్డి జిల్లా సిఐటియు నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి. కిషన్ మంగళవారం బడంగ్‌పేట్, మీర్‌పేట్ మున్సిపల్ కార్యాలయాల ఎదుట కార్మికులతో కలిసి మహాసభల గోడపత్రిక ను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా వివిధ రంగాల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సిఐటియు నిరంతరం ఉద్యమాలు, పోరాటాలు కొనసాగిస్తోందని చెప్పారు. నవంబర్ 10, 11 తేదీలలో జిల్లాలోని ప్రధాన పారిశ్రామిక ప్రాంతమైన కాటేదాన్‌లో సిఐటియు నాలుగో జిల్లా మహాసభలు జరుగనున్నాయని తెలిపారు. నవంబర్ 10వ తేదీ సాయంత్రం కాటేదాన్ చౌరస్తాలో స్వప్న థియేటర్ ఎదుట భారీ బహిరంగ సభను నిర్వహించనున్నామని చెప్పారు.ఈ సభకు సిఐటియు అఖిల భారత,రాష్ట్ర నాయకత్వం హాజరై, నేటి కార్మికుల జీవన పరిస్థితులు, కేంద్ర..రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై చర్చించనున్నట్లు తెలిపారు. మహాసభల్లో కార్మిక హక్కుల సాధనకు సంబంధించి పలు తీర్మానాలు ఆమోదిస్తామని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా, అలాగే షెడ్యూల్డ్ ఎంప్లాయ్మెంట్‌లలో కార్మికుల సంక్షేమానికి సంబంధించిన చట్టాల అమలు వంటి అంశాలపై కూడా చర్చ జరగనుందని



వారు తెలిపారు.కార్మిక వర్గం ఐక్యంగా ముందుకు రావాలి. నేటి పరిస్థితుల్లో ఈ మహాసభలు అత్యంత ప్రాధాన్యమైనవని అన్నారు. అందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి అని కిషన్ పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు యాదగిరి చారి, దాసరి బాబు, శేఖర్ యాదవ్, పాండు నాయక్, శివ, వెంకయ్య, మల్లికార్జున్ లక్ష్మారెడ్డి, తులసయ్య, అలాగే మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సురేందర్, కార్మిక నాయకులు సంపత్ రెడ్డి, చరణ్, లింగం గౌడ్, బాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధి పట్ల రాష్ట్ర చైర్మన్ చల్లా నరసింహారెడ్డి ఆకాంక్ష..





బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 04):మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ లో చల్లా లింగారెడ్డి నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి సందర్శించారు.పాఠశాల అభివృద్ధి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించిన ఆయన, విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను మరింత మెరుగుపరచేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించిన చైర్మన్, క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ప్రోత్సహించారు.
ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎ.నాగమణి, అసిస్టెంట్ కమిషనర్ సంరెడ్డి నాగేందర్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది,మాజీ ఎంపీటీసీ సిద్దాల దశరథ్, మురళి గౌడ్, స్థానిక ఎంఈఓ కృష్ణయ్య తో పాటు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో గ్రామాభివృద్ధి

–తల్లారంలో రూ.20లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 4): ఎమ్మెల్యే కాలె యాదయ్య సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని సోషల్ మీడియా ఇంచార్జీ తల్లారం మాణిక్యం అన్నారు. మంగళవారం చేవెళ్ల మండల పరిధిలోని తల్లారం గ్రామంలో రూ.20లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే కాలె యాదయ్య సహకారంతో పరిష్కరించి తల్లారం గ్రామాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. గ్రామంలోని ప్రతి వార్డులో అండర్ డ్రైనేజ్ సీసీ రోడ్డు పనులకు మరిన్ని నిధులు మంజూరు చేయించి పరిష్కరిస్తామన్నారు. గ్రామంలో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, ప్రజలకు ఎమ్మెల్యే నిత్యం అందుబాటులో ఉంటారన్నారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

### మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును పరామర్శించిన ఎమ్మెల్సీ మల్క కొమరయ్య

హైదరాబాద్, మేజర్ న్యూస్:బీ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య పరామర్శించారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య ఇటీవల తన తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు ని కోల్పోయిన మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ని %ు% వారి కుటుంబ సభ్యులను కోకాపేటలోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.

# ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలి : ఎంపీడీవో కుసుమ మాధురి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (నవంబర్04) : మురుగునీరు రోడ్డుపై పారకుండా గ్రామంలోని ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని ఎంపీడీవో కుసుమ మాధురి చెప్పారు.శనివారం మండలంలోని సింగంపల్లి గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ అభిషేక్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకంలో పనుల గుర్తింపు, కార్బన్ క్రెడిట్స్, లింక్ రోడ్స్, ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాల పై గ్రామ సభలో పనుల గుర్తింపుపై చర్చించినట్లు ఎంపీడీవో తెలిపారు. అదేవిధంగా గ్రామంలో మురుగు నీరు రోడ్లపై ప్రవహించడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు, అందుకోసం గ్రామంలోని ప్రతి ఒక్కరు తమ ఇంట్ల ఆవరణలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామానికి వెళ్లేందుకు బీటీ రోడ్డు మంజూరు అయినప్పటికి నిర్మాణం చేపట్టకపోవడంతో రోడ్డుపై ఏర్పడ్డ తాత్కాలి గుంతలు పూడ్చేందుకు గ్రామస్తులు చర్యలు చేపట్టాలని కోరారు. గ్రామానికి వచ్చే బస్సుల రాకపోకలకు ఆటంకం కలగకుండా రోడ్డుపై ఏర్పడ్డ గుంతలను పూడ్చేందుకు తాత్కాలిక మరమ్మత్తు పనులు చేయించాలని నాయకులు, గ్రామస్తులకు వివరించారు. గ్రామంలో నెలకొన్న వివిధ సమస్యలపై గ్రామస్తులువినతి పత్రం అందజేసినట్లు ఎంపీడీవో తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు త్వరితగతిన నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని కోరినట్లు ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలో ఏపీవో మాధవ రెడ్డి, ఇంచార్జి పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, టి ఏ జయమ్మ, వెంకటేష్ గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# సరూర్‌నగర్ స్టేడియంలో మాల రణభేరి మహాసభ

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఈ నెల 23న సరూర్‌నగర్ స్టేడియం గ్రౌండ్‌లో జరగనున్న మాల రణభేరి మహాసభకు ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర కమిటీ "బస్తీ బాట" కార్యక్రమాన్ని చేపట్టి నగరంలోని మాల బస్తీల్లో విస్తృత అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.మంగళవారం ప్రేమ్‌నగర్‌లో నిర్వహించిన బస్తీ బాట కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి. చెన్నయ్య, రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు పాల్గొని మాల వీధుల్లో తిరిగి ప్రజలను రణభేరి మహాసభకు ఆహ్వానించారు.